ప్రజాశక్తి

శనివారం 01 జులై 2023 5 కర్నూలు

కూర'గాయాలు'

- భారీగా పెరిగిన ధరలు - రూ.130కు చేరిన టమోటా ధర
- బెంబేలెత్తుతున్న సామాన్యులు

రైతు బజార్‌లో కూరగాయలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కూరగాయాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. టమోటా ధర ఏకంగా రూ.130కు చేరింది. భారీగా పెరిగిన ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు...

కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. వంటింటికి చేరకముందే ధరలు ఉడుకుతున్నాయి. అకాల వర్షాలు కూరగాయల దిగుబడిపై ప్రభావం చూపాయి. వడగళ్ల వర్షాలకు కూరగాయలు కుళ్లిపోయి పంటలు దెబ్బతిన్నాయి. మరోవైపు ఎండలు కూడా మండిపోవడంతో కూరగాయల సాగుపై ప్రభావం పడింది. ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న కూరగాయల ధరలు కుత కుత ఉడుకుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మధ్య తరగతి కుటుంబాలు కూరగాయలు చూస్తేనే వణికిపోయే పరిస్థితి వచ్చింది. ఏ కూరగాయల ధర చూసినా కిలో వందకు పైగానే పలుకుతున్నాయి. అన్ని వంటకాల్లో తప్పనిసరిగా ఉపయోగించుకునే టమోటా కిలో రూ.130కు చేరింది. మిర్చి ధర రూ.120కి చేరుకుంది. కిలో వంకాయలు రూ.46, కాకరకాయలు రూ.60, క్యాలిఫ్లవర్ రూ.56, క్యారెట్ రూ.56, బీన్స్ రూ.100కు విక్రయిస్తున్నారు. కిలో చిక్కుడు కాయలు రూ.90కి అమ్ముతున్నారు. ధరల పెరుగుదల రైతులకు ఊరటనిచ్చినా వినియోగదారులు మాత్రం విలవిల్లాడుతున్నారు. పప్పుల ధరలతోపాటు ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుండగా జిల్లాలో సామాన్యులు నేత కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. జిల్లాలో ఈ సారి పలు ప్రాంతాల్లో కూరగాయల సాగు తగ్గిపోయింది. ఇతర రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రవాణా చార్జీలతో మరింత అదనపు భారం పడుతోంది. అధిక ఎండలతోపాటు అకాల వర్షాలు, వడగళ్లతో కూరగాయల సాగు దెబ్బతింది. బోరు బావులు, సౌకర్యం ఉన్న రైతులు మళ్లీ కూరగాయల సాగును వెంటనే ప్రారంభించినా దిగుబడి ఆలస్యం కావడంతో వచ్చిన ధిగుబడికి డిమాండ్ ఎక్కువగా ఉంది. నెల రోజుల క్రితం టమాట, మిర్చి, బెండకాయలు, దొండకాయలు, వంకాయలు, ఆలుగడ్డలు, బీరకాయ, చిక్కుడు కాయలు ఒక్కసారిగా మూడింతలు పెరిగాయి. సాధారణంగా ఏ కూరగాయలైనా కిలో రూ.80 నుంచి రూ.100 వరకు ధర పలుకుతున్నాయి. దీంతో ప్రతీనెల ఒక సామాన్య కుటుంబంపై నెలకు కనీసం అదనంగా రూ.1500 వరకు భారం పెరిగింది.

అధిక ధరలతో తగ్గిన వ్యాపారం

కూరగాయల ధరలు పెరగడంతో వ్యాపారాలు పడిపోతున్నాయి. దీంతో కూరగాయలనే నమ్ముకున్న చిరు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో కంటే తక్కువగా కూరగాయలు కొనుగోలు చేస్తున్నారని వ్యాపారులు వాపోతున్నారు. మార్కెట్‌కు ఎవరైనా వస్తే రెండు, మూడు రకాల కూరగాయలు కొనుగోలు చేసేవారని, ఒక రకం కూరగాయలతోనే సరిపెట్టుకుంటున్నారని, అది కూడా తక్కువ మోతాదులో కొంటున్నారని వ్యాపారులు తెలిపారు.

వందకు 3 రకాలూ రావడం లేదు

వంద తీసుకుని రైతు బజార్‌కు వెళ్తే సరిగ్గా మూడు రకాల కూరగాయాలు కూడా రావడం లేదు. పెరిగిన కూరగాయల ధరలతో ఏ కూరగాయలూ కొనే పరిస్థితి లేదు. మొన్నటి వరకూ ఎండదెబ్బకు భయపడితే ఇప్పుడు కూరగాయాల ధరలు మండిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూరగాయల ధరలు అదుపులో ఉంచాలి.

- భీమమ్మ, ఆదోని.

చింతపండుతో సరిపెట్టుకుంటున్నాం

టమోటా ధర రూ.130కు పెరగడం వల్ల చింతపండుతో సరిపెట్టుకుంటున్నాం. కూలికి పోతే తప్ప పూట గడవదు. ప్రస్తుతం వర్షాలు లేక కూలి పనులు కూడా దొరకడం లేదు. మేం ఎనిమిది మంది కుటుంబ సభ్యులం ఉన్నాం. ఒక కిలో కొంటే రెండు రోజులకే అయిపోతాయి. ప్రభుత్వం స్పందించి కూరగాయల ధరలను నియంత్రణలో ఉంచి ఆదుకోవాలి.

- జమీలమ్మ, హోళగుంద.

మరో విద్యుత్ ఉద్యమం

- రాష్ట్ర ప్రభుత్వానికి వామపక్షాల హెచ్చరిక - విద్యుత్ భారాలు తగ్గించాలని జిల్లా వ్యాప్తంగా నిరసన

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సర్దుబాటు పేరుతో పెంచిన కరెంటు చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోకపోతే 2000 సంవత్సరం తరహాలో మరో విద్యుత్ ఉద్యమాన్ని చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నరసింహ, ఎస్‌యుసిఐ జిల్లా నాయకులు నాగన్న లు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలను ఉపసంహరించుకోవాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ భవనం ముందు నిరసన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల ఎదుట నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు, సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకొస్తే కరెంటు చార్జీలు పెంచను అని చెప్పి మాట తప్పను మడమ తిప్పను' అని ప్రజలను మోసగించిన అధికారంలోకి వచ్చాక మూడుసార్లు కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.వందల కోట్ల భారం వేశారని విమర్శించారు. కరెంట్ వాడకాలను చూస్తే ఆయన కంటే కొసరే ఎక్కువ ఉన్నదని అన్నారు. ఇంధన సర్దుబాటు చార్జి పేరుతో 2014-15 నుండి 2018-19 సంవత్సరంలో యూనిట్ కు ఏడు పైసలు 18 నెలలపాటు వసూలు చేశారన్నారు. 2020-21 సంవత్సరంలో వాడిన కరెంటుకు ఇంధన సర్దుబాటు చార్జి పేరుతో యూనిట్‌కు 23 పైసలు చొప్పున పెంచారని, మళ్లీ ఈ సంవత్సరం ఏప్రిల్ మే జూన్ నెలలో వాడిన కరెంటుకు ఇంధన సర్దుబాటు చార్జి పేరుతో యూనిట్‌కు 40 పైసలు చొప్పున కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై భారం వేయడం దుర్మార్గమైన చర్య అనివిమర్శించారు. ఒక వినియోగదారులు కాల్చిన యూనిట్ చార్జీలు రూ.125 అయితే కష్టం చార్జీలు, మూడు సర్దుబాటు చార్జీలు కలిపి రూ.395 అవుతుందని మొత్తం బిల్లు రూ.519 అన్నారు. కల్పిన కరెంటు రేటు కంటే ప్రభుత్వం అదనంగా వేసిన భారాలే మోయలేనంతగా ఉన్నాయని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను ట్రిబుల్ షాక్ ఇచ్చిందని విమర్శించారు. గతంలో ఉన్న రెండు సర్దుబాటు చార్జీలకు అదనంగా మరో సర్దుబాటు చార్జీలు కలిపి జూన్ నెలలో బిల్లు వేశారని, బిల్లు చూసినా వినియోగదారుడు కరెంట్ షాక్ పొందా కాకుండా బిల్లు చూసి షాక్ గురవుతున్నారని తెలిపారు. ఈ భారాల వల్ల కర్నూలు జిల్లాలో ప్రజానీకానికి రూ.10 కోట్ల భారం పడుతుందని వారు తెలిపారు. ప్రజలు సర్దుబాటు చార్జీలను కట్టుకుంటూ పోతే రాబోయే కాలం కరెంటు బటన్ నొక్కడం కూడా చేతగాని పరిస్థితిలో ఉండాల్సి వస్తుందన్నారు. అందుకోసం ప్రజలు మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైందని వారు తెలిపారు. ఇదే కాకుండా భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు, పట్టణాల్లో చెత్త పన్ను, ఇంటి పన్ను, కొళాయి పన్ను పెంచి ప్రజలపై భారాలు వేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఆయన పద్ధతులు ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి వారికి తగిన బుద్ధి చెప్పే ఉద్యమాన్ని చేపడతామని వామపక్ష నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి తన విధానాన్ని మార్చుకొని ఎంతైనా సర్దుబాటు చార్జి పేరుతో ప్రజలపై వేస్తున్న అదనపు భారాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నిర్మల, ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్, సిపిఐ జిల్లా నాయకులు జగన్నాథం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ప్రజలు ఈ ప్రభుత్వాన్ని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీల జోలికొస్తే గతంలో చంద్రబాబు నాయుడుకి పట్టిన గతే జగన్మోహన్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సాయిబాబా, సుధాకరప్ప, షరీఫ్, అబ్దుల్లా విజయ్, నర్సింహులు, సిపిఐ నాయకులు శ్రీనివాసులు, మహేష్, మహిళాసంఘం నాయకురాలు అరుణ, శిరీష వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కర్నూలు విద్యుత్ భవనం ముందు ధర్నా నిర్వహిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు, వినియోగదారులు

గూడూరు : గూడూరులో సిపిఎం, సిపిఐల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నా కార్యక్రమానికి గూడూరు సిపిఐ, సిపిఎం మండల నాయకులు బిడిల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు లు అధ్యక్షత వహించారు. ధర్నానుద్దేశించి సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు బి.కృష్ణ, జె.మోహన్ మాట్లాడారు. డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ శాఖ అధికారులకు ఇచ్చారు.

కోడుమూరు : వామపక్షాల సిపిఐ, సిపిఎం రాష్ట్ర పార్టీల పిలుపుమేరకు విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోడుమూరు విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. సిఐటియు మండల కార్యదర్శి ఈరన్న, సిపిఐ పట్టణం సహాయ కార్యదర్శి మధు అధ్యక్ష వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రాముడు, సిపిఎం మండల కార్యదర్శి గఫూర్ మాట్లాడారు. హిందుస్థాన్ హోటల్ ఎదురుగా ధర్నా నిర్వహించి అక్కడ నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. **సిబెళగల్ :** సిపిఎం నాయకులు ఖాజా, హమాలీ మండల అధ్యక్షులు ఇబ్రహీం, ఆటో యూనియన్ మండల నాయకులు లక్ష్మన్న, కోదండరాముడు, కార్యదర్శి మద్దిలేటి, సిపిఐ మండల నాయకులు మల్లికార్జున, కార్యదర్శి శేషన్న, ఎఐటియుసి నాయకులు సూరి, దుబ్బన్నలు నాయకత్వంలో బస్టాండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా విద్యుత్ స్టేషన్‌కు ర్యాలీ చేపట్టారు. డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాఘవేంద్ర, హరికిషన్ రెడ్డి, సిపిఐరాజు మద్దతు తెలిపారు. విద్యుత్ ఎడికి వినతిని అందజేశారు. **వెల్దుర్తి** : విద్యుత్ ట్రూ అప్ చార్జీలను తగ్గించాలని వామపక్షాల పిలుపుమేరకు టిడిపి, కాంగ్రెస్ ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకుల మద్దతుతో వెల్దుర్తి విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ అధికారికి వినతి పత్రం అందజేశారు. **పత్తికొండ :** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి.రామచంద్రయ్య, సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి నాయకత్వంలో చదువుల రామయ్య భవనం నుండి విద్యుత్ డివిజన్ (ఎడిఇ)కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా చేశారు.

అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కోడుమూరులో విద్యుత్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అంటరానితనం, వివక్షత రూపుమాపాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

- అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి
- ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గ్రామాల్లో అంటరానితనం వివక్షత రూపుమాపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం అమలుకు సంబంధించిన జిల్లా విజిలెన్స్ , మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం అమలుకు సంబంధించి రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం మధ్య ఎలాంటి గ్యాప్ ఉండకూడదన్నారు. చట్టం అమలులో భాగంగా కల్పించాల్సిన రిహాబిలిటేషన్, రిలీఫ్ అంశాలను వేగవంతం చేసేందుకు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందులో రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్స్, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్స్ సభ్యులుగా ఉంటారన్నారు. నెలకోసారి ఈ కమిటీ సమావేశం నిర్వహించి ఈ అంశాల పై సమీక్షిస్తారన్నారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా డిఆర్ఒ, సాంఘిక సంక్షేమ శాఖ జెడిని కలెక్టర్ ఆదేశించారు. ఎస్‌సి కాలనీల్లో మాత్రమే సివిల్ రైట్స్ డే జరిపితే లక్ష్యం నెరవేరదని కలెక్టర్ పేర్కొన్నారు. ఎక్కడైతే వివక్ష జరుగుతుందో అక్కడ సమానత్వం గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలోని అన్ని సామాజిక వర్గాల సమక్షంలో సివిల్ రైట్స్ డే జరపాలని ఆదేశించారు. ప్రజల హక్కులను పరిరక్షించే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. చట్టం అమలులో కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ డే ఒక రోజును కేటాయించి నిర్వహిస్తామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సభ్యులకు హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులు శాంత కుమార్, చిటికెల శామ్యూల్ సాయి ప్రదీప్ రాజు ఊట్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఒ నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి జె.రంగలక్ష్మీదేవి, ఎస్‌సి, ఎస్‌టి సెల్ డిఎస్‌పి యుగంధర్ బాబు, డిఎస్‌పిలు, ఆర్‌డిఒలు, డివిఎంసి కమిటీ సభ్యులు రవిశాస్త్రి, ప్రభుదాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతులు :

కర్నూలు క్రైమ్ : కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమం అమలు పిసిఆర్,పిఒఎ చట్టాలు - జిల్లా త్రైమాసిక స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిఎంసి సభ్యులు కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను వినతి పత్రాల ద్వారా తెలిపారు. డివిఎంసి సభ్యులు ప్రభుదాస్ ,కాకర్ల శాంతి కుమార్ మాట్లాడుతూ ఎస్‌సిలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

ఉమ్మడి కర్నూలుకు రూ.100 కోట్లు మంజూరు

- సెర్ఫ్ సిఇఒ ఎఎండి ఇంతియాజ్ వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రధానమంత్రి జన వికాస్ ప్రోగ్రాంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో రూ.100 కోట్లు మంజూరయ్యాయని రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిఇఒ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ సెక్రటరీ ఎఎండి ఇంతియాజ్ తెలిపారు. శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాలులో మైనార్టీ సంక్షేమ పథకాల అమలు, ఇతర అంశాలపై సంబంధిత అధికారులు, నగరంలోని మైనారిటీ ప్రముఖులతో ఎఎండి ఇంతియాజ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన నిర్వహించారు. ఎఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ కర్నూలు ఉమ్మడి జిల్లాలకు సంబంధించి ప్రధానమంత్రి జనవికాస్ కార్యక్రమం గత 2019 సంవత్సరం వరకు అనేక ప్రాజెక్టులు మంజూరయ్యాయని ఇందులో హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రీమెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ హాస్టల్స్, ఐటిఐ, ఉర్దూ డిగ్రీ కాలేజీలు, సద్భావన మండపాలు, ప్రైమరీ హెల్త్ సెంటర్స్, తదితరాలున్నాయన్నారు. ఇందులో కొన్ని వర్కులు సైట్ అలాట్మెంట్ అయ్యాయని, ఇందులో కర్నూలు,పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ గర్ల్స్ మంజూరయిందన్నారు. గర్ల్స్ కాలేజ్ పై నిర్మాణానికి కలెక్టర్‌ను అడిగామన్నారు. ఇందుకు కలెక్టర్ కూడా సుముఖత వ్యక్తం చేశారన్నారన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ కూడా రూ.కోటి మంజూరయ్యాయని రూ.18 కోట్లు రెసిడెన్షియల్ స్కూళ్లకు మంజూరయ్యాయని తెలిపారు. దీనికి కూడా స్థలం కేటాయించామన్నారు. ఈ పనులు కూడా చేపడతామన్నారు. నంద్యాల జిల్లాలో కూడా కొన్ని ప్రాజెక్టులు మంజూరు అయ్యాయని, వాటిని కూడా త్వరితగతిన మొదలు పెడతామన్నారు. కర్నూలు జిల్లాలో మైనార్టీ పాపులేషన్ ఎక్కువగా ఉందని ఇక్కడ జరుగుతున్న పనులను కూడా వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆదోనిలోని ఐటిఐ కాలేజీలో పోస్టులను కూడా మంజూరు చేశామన్నారు. కర్నూలు జిల్లాలో నిర్మాణంలో ఉన్న జూనియర్ కాలేజీలు, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ పాఠశాలలను త్వరితగతి నిర్మించాలని ఇప్పటికే గతంలో పిఎంజెవికె ద్వారా అనేక పనులను చేపట్టామన్నారు. కలెక్టర్ డాక్టర్ జి.సజన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం ముస్లిం మైనార్టీలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. భవన నిర్మాణాల స్థల విషయాలలో సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ షేక్ మస్తాన్ వలి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహా ఫర్వీన్, అధికారులు, నగరం లోని మైనారిటీ ప్రముఖుల, వివిధ మైనార్టీ రెసిడెన్సి స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్ హెల్త్ వర్సిటీ విసిని కలిసిన డాక్టర్ ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

విసి బాబ్జితో డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి

డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ బాబ్జిని, రిజిస్ట్రార్ డాక్టర్ రాధికరెడ్డిని వారి చాంబర్లో కర్నూలు జిజిహెచ్ గుండె , ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి శుక్రవారంమర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి అకాడమిక్ సెనేట్ మెంబర్ అయినందున యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలు, వైద్యులకు సంబంధించిన సమస్యల గురించి వారితో చర్చించామని తెలిపారు.

అధునాతన సాంకేతిక పరికరాలతో వైద్యం

మెడికవర్ హాస్పిటల్స్ క్లస్టర్ హెడ్ మహేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాయలసీమలోనే అత్యాధునిక పరికాలతో కర్నూలు మెడికవర్ హాస్పిటల్స్‌లో వైద్యం అందిస్తున్నామని మెడికవర్ హాస్పిటల్ క్లస్టర్ హెడ్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఆంకాలజీ(కేన్సర్‌కు) సంబంధించి జిల్లాలో మెడికవర్, విశ్వభారతి హాస్పిటల్స్‌లోనే ఉందన్నారు. మెడికవర్‌లో ప్రతీది ఉందని , అందుకు తగిన అనుభవజ్ఞులైన వైద్యులు కూడా ఉన్నారు.గుండెకు ఐవిఎస్ స్టంటు ఎలాంటివి వాడాలని తెలుసుకోవడానికి చికిత్సలు, క్యాల్సియమ్ బ్లాక్స్‌ను క్యూర్ చేసే వేద్యం ఉంది. బ్రెయిన్ ట్యూమర్‌కు న్యూరో మైక్రోస్కోప్ 160 స్లైస్ సిటీస్కాన్ ఉంది. ఇది రాయలసీమలోనే పెద్దది. ఇంటర్ వ్యాస్కులర్ రేడియాలజి ఉంది. ల్యాప్రోస్కోపిక్ ఎక్కువగా చేయిస్తాం. మోకాళ్ల నొప్పులకు పిఆర్‌పి ఇంజక్షన్ వేయిస్తాం. ఎక్కువ మందికి ఆపరేషన్‌తో నిమిత్తం లేకుండా మోకాళ్ల గుజ్జు అరిగిన కేసులు ఈ ఇంజక్షన్ ద్వారా సరి చేస్తాం. లెగమెంట్ ట్రీట్‌మెంట్, షోల్డర్స్, ఆర్థోస్కోపి తక్కువ ధరకే వేస్తున్నాం. డాక్టర్‌డే సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు వైద్యులకు అభినందన

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

డాక్టర్స్‌డే సందర్భంగా సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8.30 గంటలకు. కార్మిక కర్షక భవన్ కర్నూలులో వైద్యులకు అభినందన సభ నిర్వహిస్తున్నట్లు సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ కె. ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ప్రకటనల పేర్కొన్నారు. వైద్యో నారాయణో హరి. వైద్యుడు దేవుడితో సమానం అంటారు. దేవుడి మాటేమోగాని వైద్యుడు ప్రాణదాత అనటం అతిశయోక్తి కాదన్నారు. ఒక్కో సారి డాక్టర్ కూడా ప్రాణాలు నిలుపలేక పోవచ్చని పేర్కొన్నారు. అనేక సందర్భాలలో కొన ఊపిరితో ఉన్న వారికి కూడా తమ వైద్యంతో పోతున్న ప్రాణాన్ని నిలిపి పునర్జన్మ నివ్వగలిగిన శక్తి డాక్టర్‌కే వుందన్నారు. అందుకే డాక్టర్‌ను ప్రాణదాత అన్నారని, వైద్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో కూడా సామాజిక స్పృహతో, సేవా భావంతో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్లు కొంతమందిని మనం చూస్తామన్నారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములవుతూ మేమున్నాం మీ సేవా కార్యక్రమాలు ఆపకండి, కొనసాగించండి అంటూ ప్రతి సందర్భంలో తాము నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులకు హాజరై తమ విలువైన సమయాన్ని వెచ్చించి రోగులకు (ప్రజలకు) ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న వారు కొందరైతే, పరోక్షంగా మా వెన్ను తట్టి ప్రోత్సహించే డాక్టర్ వి.లక్ష్మినారాయణ, డాక్టర్ శంకర శర్మ, డాక్టర్ పిబి. కన్న, డాక్టర్ వీర మోహన రావు, డాక్టర్ సుధాకర్, డాక్టర్ చంద్రశేఖర్ వంటి ఎంతో మంది సామాజిక స్పృహతో సేవాభావం కలిగిన డాక్టర్లు ఉన్నారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులకు హాజరై వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ఎం. నాగభూషణ రావు, డాక్టర్ బి.భరత్, డాక్టర్ టి.వినోద్, డాక్టర్ కె.సంధ్య, డాక్టర్ పర్వీన్ దేశాయ్‌లకు అభినందన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ విద్యావేత్త సెంట్ జోసెఫ్ డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ శౌరిల్‌రెడ్డి, పముఖ వ్యాపారవేత్త, మైనారిటీ నాయకులు వాహిద్ ఉస్సేన్ లు పాల్గొంటారని తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నిర్వహిస్తున్న వైద్యుల అభినందన కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

జగన్ పాలన జన రంజకం : కాటసాని

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్



అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన జన రంజకంగా సాగుతుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కల్లూరు అర్బన్ 28వ వార్డు పందిపాడులో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలనీలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డ్ కార్పొరేటర్ నారాయణ రెడ్డి, కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి, కార్పొరేటర్లు సంగాల సుదర్శన్ రెడ్డి, దండు లక్ష్మీకాంత్ రెడ్డి, కర్నూలు జిల్లా కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కల్లా వెంకట రమణారెడ్డి, పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, వైసిపి ట్రేడ్ యూనియన్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు భీమేష్ రెడ్డి, పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి మిడుతూరు శ్రీనివాసులు యాదవ్, నాయకులు పాల్గొన్నార

తిమ్మందొడ్డి బిపిఎంకు సన్మానం

ప్రజాశక్తి సి బెళగల్ : మండలంలోని తిమ్మందొడ్డి పోస్టు బ్రాంచ్ పోస్టు మాస్టర్ వేణు గోపాల్ రావుకు శుక్రవారంఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఇందుకు ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక పోస్టు మాస్టర్ బి.శ్రీనివాసులు, ఆయా బ్రాంచీల సిబ్బంది, ఆత్మీయులు హాజరయ్యారు. వేణుగోపాల్ రావు 1981 నవంబర్‌లో ఉద్యోగం పొందారని సుమారు 42 ఏళ్ల పాటు సేవలు అందించారని కొనియాడారు. బెళగల్ మాజీ సర్పంచి చిన్న మునెప్ప,తిమ్మందొడ్డి మాజీసర్పంచి రాఘవేంద్ర, పాల్గొన్నారు.

అమ్ముడుపోయిన డిఇఒ : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యానికి జిల్లా విద్యాధికారి అమ్ముడు పోయారని ఎస్‌ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్ ఆరోపించారు. శుక్రవారం ఎస్‌ఎఫ్ఐ కర్నూలు నగర కమిటీ సమావేశం కార్మికకర్షక భవన్లో సిటీ అధ్యక్షులు అమర్ అధ్యక్షతన నిర్వహించారు. సిటీ కార్యదర్శి సాయి ఉదయ్ మాట్లాడుతూ కర్నూలు డిఇఒ విద్యాసంస్థలకు అమ్ముడుపోయిన విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వాన్ని బంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులతో పుస్తకాల అమ్ముతుంటే వాటిని ప్రశ్నించకుండా వారికి సహకరిస్తున్నారన్నారు. ఏమాత్రం చర్యలు తీసుకోకుండా ఏమరపాటుగా ఉన్న డిఇఒపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి కోరారు. కర్నూల్ నగరంలో అనేక రకాల ప్రైవేట్ పాఠశాలలు ఫైర్ సంబంధించిన నిబంధనలు, సరైన మైదానాలు లేవన్నారు. బస్సులు ఫిట్నెస్ లేకుండా నడుపుతున్నారని పలుమార్లు డిఇఒకు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు పూను ఁకుంటామని హెచ్చరించారు. సిటీ ఉపాధ్యక్షులు నరసింహా, సహాయ కార్యదర్శిలు అబ్బు భాస్కర్, నాయకులు తేజా, వీరేష్, యోగి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా రు.13.52 కోట్లు విడుదల

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న 14 552 మంది రైతులను రూ.13.52 కోట్ల నిధులు మంజూరు అయినట్లు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ శుక్రవారం వేలేకరులకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ పంటల బీమా వేరుశనగ కు ఎకరాకు రు.3337, ప్రత్తికి రు.2720, ఉల్లి పంటకు రు.10,250 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ నిధులను ఈ నెల 8 న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులు మీదగా బటన్ నొక్కి రైతుల ఖాతాలోకి జమ చేస్తారని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మీనాక్షి నాయుడు

బస్సు యాత్రను దిగ్విజయం చేయండి

- టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

'భవిష్యత్తుకు గ్యారెంటీ' బస్సు యాత్రను దిగ్విజయం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు కోరారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోతో వైసిపి నాయకులకు గుబులు మొదలైందన్నారు. మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరించి 'భవిష్యత్తుకు గ్యారెంటీ' అనే నమ్మకాన్ని కలిగించాలన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ బస్సుయాత్ర ఈనెల 6న నియోజకవర్గంలోని చాగి గ్రామానికి చేరుకుంటుందని తెలిపారు. భారీ ఎత్తున స్వాగతం పలికి దిగ్విజయమయ్యేలా కృషి చేయాలని కోరారు. చాగి నుంచి మొదలయ్యే బస్సుయాత్ర ఆదోని పట్టణం గుండా బైచిగేరి వద్ద ప్రజలనుద్దేశించి ప్రసంగం ఉంటుందన్నారు. అక్కడి నుంచి మంత్రాలయం నియోజకవర్గం తారాపురం వద్దకు వీడ్కోలు పలికే విధంగా కార్యక్రమం షెడ్యూలు ఉంటుందన్నారు. నాయకులు ఉమాపతి నాయుడు, భూపాల్ చౌదరి, అప్సర బాష, సున్నంబట్టి లక్ష్మన్న, బుద్ధారెడ్డి, రంగన్న, లక్ష్మి నారాయణ, బసవ, ప్రతాప్ రెడ్డి, మహబూబ్ బాషా, ఇంతియాజ్ ఉన్నారు.

మహిళా పోలీసులకు సన్మానం

మహిళా పోలీసులను సన్మానిస్తున్న ఛైర్మన్, కమిషనర్

ప్రజాశక్తి - ఆదోని

డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న మహిళా పోలీసులను శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, కమిషనర్ రఘునాథ్ రెడ్డి శాలువాతో సన్మానించారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో వారు మాట్లాడారు. ఆదోనిలో మహిళా పోలీసులుగా విధులు నిర్వహిస్తున్న 24వ వార్డు హైమావతి, 31వ వార్డు జ్యోతి మంగళవారం జిల్లాలో రివ్యూ మీటింగుకు హాజరయ్యారని తెలిపారు. రెండు జిల్లాలో 21 మందిని డిజిపి గుర్తిస్తే, అందులో ఆదోని అర్బన్‌లో ఇద్దరు మహిళా పోలీసుల సేవలు మెచ్చి ప్రశంసా పత్రం, రివార్డు అందజేశారని చెప్పారు. ఇలాంటి మరేన్నో ప్రశంసా పత్రాలు, అవార్డులు, రివార్డులు సాధించాలని ఆకాక్షించారు. అసిస్టెంట్ కమిషనర్ అనుమప పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితే విజయం సొంతం

- ఎంఇఒలు, ఉపాధ్యాయులు

- ఎస్ఎస్‌వి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - హొళగుంద

బహుమతులు అందజేస్తున్న ఎంఇఒలు

క్రమశిక్షణ, లక్ష్యంతో చదివితే విజయం సొంతమవుతుందని ఎంఇఒ-1 ఈరన్న, ఎంఈఓ-2 జగన్నాథ్ తెలిపారు. శుక్రవారం హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఎస్ఎస్‌వి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. మండలంలోని అన్ని పాఠశాలల మొదటి, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఎస్ఎస్‌వి ప్రతిభ బహుమతుల ప్రదానం కార్యక్రమాన్ని యువనాయకులు ఎస్‌కె.గిరి ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎంఇఒలు, ఉన్నత పాఠశాల ఛైర్మన్ సిద్ధప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు ఇష్టంతో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదవాలని, ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలలకు పేరు, ప్రతిష్టలు తీసుకు రావాలని కోరారు. అనంతరం ఎంఇఒలు, ఉపాధ్యాయులు, పాఠశాల ఛైర్మన్, పాఠశాల కమిటీ సభ్యుల చేతుల మీదుగా హొళగుంద, హెబ్బటం, గజ్జెహళ్లి, ఎల్లార్తి, ఇంగలదహాల్ పాఠశాలల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు హొళగుంద ఎన్ఎమ్‌డి.నజీర్ అహ్మద్, ఎల్లార్తి శివశంకర్ రెడ్డి, ఎస్ఎస్‌వి షబ్బీర్, సీనియర్ ఉపాధ్యాయులు కబీర్, పాఠశాల ఛైర్మన్ సిద్ధప్ప, పాఠశాల కమిటీ సభ్యులు మంగన్న,

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ - సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నాలు

ప్రజాశక్తి - ఆదోని

పెంచిన విద్యుత్ చార్జీలు, వ్యవసాయ బోర్లకు స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీలను ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్‌బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మిరెడ్డి, సుదర్శన్, సిపిఎం సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మల్లికార్జున, మునెమ్మ హాజరయ్యారు. శుక్రవారం తిమ్మారెడ్డి బస్టాండ్ నుంచి ఊరేగింపుగా వెళ్లి స్థానిక విద్యుత్ డివిజనల్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు కల్లుబావి రాజు, లింగన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి అధికారంలో వచ్చిన నాలుగేళ్లలో ఏడు సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని విమర్శించారు. విద్యుత్ సంస్కరణల పేర్లతో వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి జగన్ వ్యతిరేకించకుండా మీటర్లు బిగించేందుకు సానుకూలంగా ఉండడం దారుణమని తెలిపారు. సిపిఐ పట్టణ మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, విజయ్ కుమార స్వామి, సిపిఐ మండల నాయకులు, మాజీ సర్పంచి హనుమంతు, గంగన్న, నాగరాజు, గుడిసె ఈరన్న, మధురై, ఎల్లప్ప, సిద్ధిలింగ, కరెంటు ఈరన్న, తమ్మారెడ్డి, ఎఐటియుసి నాయకులు ఒ.బి.నాగరాజు, ఎంకన్న, భీమేష్, ప్రకాష్, నాయకులు గిరిమల్లప్ప, రమేష్, రంజిత్ గౌడ్, ఎఐఎస్ఎఫ్ నాయకులు దస్తగిరి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు వీరేష్, వెంకటేష్, పిడిఎస్‌యు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని సోమప్ప సర్కిల్ నుంచి కళ్లకు గంతలు కట్టుకొని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి, అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న అధ్యక్షత వహించారు. అఖిలపక్ష నాయకులు బి.రామాంజనేయులు, పంపన్న గౌడ్, రాముడు, రాజు, సుందర్ రాజ్, మల్లికార్జున, ఖదీర్, ఆదెన్న, ఏసోపు, మాల నరసన్న, బతకన్న, రామాంజనేయులు మాట్లాడారు. అఖిలపక్ష నాయకులు బిటి.చిన్నన్న, బాలరాజు, సత్తన్న, రాముడు, ప్రసాద్, కెసి.జబ్బార్, ఏసోబు, రంగస్వామి గౌడ్, కొండయ్య చౌదరి, హనీఫ్, మల్లికార్జున, బజారి, మిఠాయి నరసింహులు, ఆంథోని పాల్గొన్నారు. **మంత్రాలయం** మండల కార్యాలయం వద్ద సిపిఐ, సిపిఎం కార్యకర్తలతో కలిసి నిరసన చేపట్టారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.అంజిబాబు, సిపిఐ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ భాస్కర్ యాదవ్, సిపిఎం మండల కార్యదర్శి హెచ్.జయరాజు, సిపిఐ మండల నాయకులు లక్ష్మణ్ నాయక్, సిపిఎం నాయకులు ప్రాణేష్, ఆంధ్రయ, లక్ష్మన్న, వెంకటేష్, సిపిఐ నాయకులు దుబ్బన్న, హనుమంతు, గాబ్రియల్ పాల్గొన్నారు. **దేవనకొండ** టర్నింగ్ సమీపంలోని విద్యుత్ కార్యాలయం దగ్గర సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు కె.మద్దిలేటి శెట్టి, బి.వీరశేఖర్ హాజరయ్యారు. నాయకులు యూసుఫ్, అశోక్, బాష, సుల్తాన్, దస్తగిరి, రమేష్, శ్రీనివాసులు, రషీద్, నాగరాజు, బడే సాహెబ్, మధు, మేకల దస్తగిరి, రాఘవేంద్ర పాల్గొన్నారు. **ఆలూరు** విద్యుత్ సబ్ స్టేషన్ డిఇ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అంతకుముందు వామపక్షాల ఆధ్వర్యంలో గెస్ట్ హౌస్ నుంచి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీగా నినాదాలతో వెళ్లారు. సిపిఎం సీనియర్ నాయకులు కెపి.నారాయణ స్వామి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూపేష్, నాయకులు ఈశ్వర్ గౌడ్, ఈరన్న, మైనా, గోవర్ధన్, షేకున్‌బీ, విఠల్, వీరేష్, రామాంజనేయులు, మునిస్వామి, రాజు పాల్గొన్నారు. **ఆస్పరి** విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ ఎఇ మల్లికార్జునకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం సీనియర్ నాయకులు బాలకృష్ణ, మాణిక్యప్ప, రంగస్వామి, సిపిఐ నాగేంద్రయ్య, విరుపాక్షి, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, నాయకులు కృష్ణమూర్తి, మల్లేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి, బలరామ్, రంగన్న పాల్గొన్నారు. **పెద్దకడబూరు** విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఎఇ నాగేంద్రకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దేవదాసు పాల్గొన్నారు. **కోసిగి (రూరల్)** విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం లైన్ ఇన్‌స్పెక్టర్ శివానందయ్యకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం, సిపిఐ నాయకులు రాముడు, గోపాల్, వీరేష్, రామకోటి హనుమంతు, నాగేంద్ర, ఛార్లెస్, హుస్సేని, ప్రకాష్, ఫిలిప్, చిన్న ఆంజనేయ, రంగ, హనుమంతు, శాంతప్ప, చిన్ని, తిమ్మయ్య, నరసింహులు, ఓంకార్ స్వామి పాల్గొన్నారు.

ఆదోనిలో ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న రాధాకృష్ణ

ఎమ్మినూరులో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

మంత్రాలయంలో ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ఆలూరులో...

పేదలకు సంక్షేమ పథకాలు

- మంత్రి గుమ్మనూరు జయరామ్

- నగరూరులో 'గడపగడపకు'

లబ్ధిపత్రాన్ని అందజేస్తున్న మంత్రి గుమ్మనూరు

ప్రజాశక్తి - ఆస్పరి

రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు కొండంత అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని నగరూరు గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. సర్పంచి సావిత్రమ్మ అధ్యక్షత వహించారు. ముందుగా వైసిపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రూ.30 లక్షలతో నిర్మిస్తున్న బిటి రోడ్డుకు భూమి పూజ చేశారు. సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం ద్వారా వారికి చేకూరిన లబ్ధికి సంబంధించి పత్రాలు అందజేశారు. నివాస గృహాల మధ్య ఎలాంటి రక్షణ లేకుండా అపాయకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను చూసిన మంత్రి విద్యుత్ అధికారులపై మండిపడ్డారు. వారం రోజులలో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జయరామ్ మాట్లాడారు. అర్హత ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. జల జీవన్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయిలకు రూ.55 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామంలో రూ.17 లక్షలతో డ్రెయినేజీ పనులకు నిధులు కేటాయించారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి, జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, జడ్‌పిటిసి దొరబాబు, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, మండల కన్వీనర్ పెద్దయ్య, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, ఎంపిటిసి శంకరప్ప, మాజీ ఎంపిటిసిలు మురళీమోహన్, ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు వెంకన్న, సిఐఒ అశోక్, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు, కేశవరెడ్డి, ఎంపిడిఒ రాణెమ్మ పాల్గొన్నారు.

జగన్‌తోనే రైతులకు భరోసా

- వైసిపి కన్వీనర్ ఏరూరు రంగస్వామి

ప్రజాశక్తి - చిప్పగిరి

పంటల బీమా పరిహారం పత్రాలను ప్రదర్శిస్తున్న నాయకులు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి, ఏ సమస్య వచ్చినా తెలుసుకోవడానికి రైతు భరోసా కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని వైసిపి కన్వీనర్ ఏరూరు రంగస్వామి తెలిపారు. శుక్రవారం ఏరూరు గ్రామంలో ఎఒ జయలక్ష్మి ఆదేశాల మేరకు పంటల బీమా పత్రాలను ఏరూరు రైతు భరోసా కేంద్రంలో ఆర్‌బికె అసిస్టెంట్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వైసిపి కన్వీనర్ రంగస్వామి విడుదల చేసి అతికించారు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడారు. 2022లో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం విడుదలైందన్నారు. 4,105 మంది రైతులకు సంబంధించిన 13,444.19 ఎకరాలకు రూ.2,03,50,080 విడుదలైందని తెలిపారు. సాగునీటి కింద పంటలు వేసి నష్టపోయిన 365 మంది రైతులకు సంబంధించి 330.27 ఎకరాలకు రూ.50,78,858లను ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. ఆయా ఆర్‌బికెలలో బీమా పరిహార పత్రాలను ప్రదర్శిస్తారని, ప్రతి రైతూ చూసుకోవచ్చని తెలిపారు. సర్పంచి భర్త సేనాపతి, విఆర్ఒ పెద్దన్న, అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న, రైతులు పాల్గొన్నారు.

'కురువలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి'

ఆదోని : జిల్లాలో కురువలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కురువ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం టిడిపి జిల్లా కార్యాలయంలో పలువురు నాయకులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కురువ సంఘం జిల్లా అధ్యక్షులు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప మాట్లాడారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు చరితమ్మ, కర్నూలు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ టిజి.భరత్‌కు శుభాకాంక్షలు తెలిపి మర్యాదపూర్వకంగా కలిసి రాజకీయ పరిస్థితులు వివరించినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రెండు ఎమ్మెల్యే, ఒక ఎంపీ సీటు ఇవ్వాలని, విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సహకరించాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, కురువ పెద్దలు ఆలూరు జయరాముడు, పంచలింగాల నాగరాజు, కబడ్డీ నారాయణ, అధికారి రామచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పరమేష్, కోశాధికారి మహేంద్ర, నగర అధ్యక్షులు పర్ల ఎల్లప్ప, జిల్లా కన్వీనర్లు మహానంది, వెంకట రాముడు, విద్యార్థి సంఘం నాయకులు రామకృష్ణ, దళిత రత్న సేవా అవార్డు గ్రహీత శివయ్య ఉన్నారు.

'విఒఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలి'

ప్రజాశక్తి - దేవనకొండ

వైఎస్ఆర్ క్రాంతి పథంలో పనిచేస్తున్న విఒఎలకు ఉద్యోగ భద్రత, ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించాలని విఒఎల యూనియన్ జిల్లా అధ్యక్షులు బసవరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిఎల్ఆర్‌సి భవనంలో దేవనకొండ మండల ఎపి వైకెపి విఒఎల యూనియన్ సమావేశం మండల అధ్యక్షులు పరమేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా బసవరాజు హాజరయి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుపేద మహిళల ఆర్థిక, సామాజిక స్వావలంబన దిశగా వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మహిళల గడప వద్దకు అందించడంలో విఒఎలు కీలక పాత్ర వహిస్తున్నారన్నారు. మహిళలకు అందుబాటులో ఉండి సెర్ఫ్ నిర్వహించే ప్రతి పనిలో పాల్గొని విజయవంతం చేస్తున్నారన్నారు. యూనియన్ జిల్లా కోశాధికారి పద్మావతి, జిల్లా ఉపాధ్యక్షులు రవి కుమార్, సహాయ కార్యదర్శి భాస్కరనాయుడు, తిక్కన్న, గోనెగండ్ల మండల అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, మిన్నెల్లా, దేవనకొండ మండల కార్యదర్శులు కృష్ణ వేణి, వెంకటేశ్వర రెడ్డి, మిన్నెల్లా, హుస్సేని, వినోద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బసవరాజు

'జగనన్న సురక్ష'తో పేదలకు మంచి

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అర్హుల తలుపు తట్టి మంచి చేసే కార్యక్రమం 'జగనన్న సురక్ష' అని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 1 నుంచి ప్రతి గ్రామ సచివాలయంలో 'జగనన్న సురక్ష' నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. గ్రామ సచివాలయంలో సమస్యలను నమోదు చేసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. 'జగనన్న సురక్ష'ను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళా టీచర్లకు రక్షణ కల్పించాలి

- సిపిఎం మండల కన్వీనర్ రాముడు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా టీచర్లకు రక్షణ కల్పించాలని సిపిఎం మండల మండల కన్వీనర్ రాముడు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కోసిగిలోని ఓ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న మహిళా టీచర్‌పై కోసిగి గ్రామానికి చెందిన దిల్‌వర్ వలీ అత్యాచారయత్నానికి పాల్పడడం దారుణమని తెలిపారు. మహిళా టీచర్‌పై అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితుని కఠినంగా శిక్షించాలని కోరారు. విద్యార్థులకు రక్షణ లేదనుకుంటే టీచర్లకు కూడా రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా నిందితునిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా టీచర్ అడిగిన ప్రాంతానికి బదిలీ చేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

చట్టాలపై అవగాహన అవసరం

- తహశీల్దార్ హుస్సేన్ సాబ్, ఎస్ఐ శ్రీనివాసులు

హొళగుంద : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ హుస్సేన్ సాబ్, ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండలంలోని కోగిలతోట గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో అన్నదమ్ము ల్లాగా శాంతియుతంగా జీవించాలన్నారు. ఎవరైనా కులం పేరుతో దూషించినా, తాగునీరు, దేవాల యాల దగ్గర వివక్ష చూపించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్న కులం, పెద్ద కులమనే భావన వీడాలని తెలిపారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దినోజు కుమార్, విఆర్ఒ వీరేష్, గ్రామ దళిత సమాఖ్య నాయకులు శంకరప్ప, వీరేష్, గాదిలింగ పాల్గొన్నారు.

అంచెలంచెలుగా ఎదిగిన బిటి

- పార్టీ పట్ల విధేయతే కారణమంటున్న విశ్లేషకులు

ప్రజాశక్తి - ఆదోని

అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ బిటి.నాయుడు రాజకీయంగా అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్న తరుణంలో ఎమ్మెల్సీ, శాసనమండలి ఉప నాయకులు, టిడిపి రాష్ట్ర నాయకులు బిటి.నాయుడును తాజాగా టిడిపి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆదోని ప్రాంత వాసి బిటి.నాయుడు టిడిపి జిల్లా అధ్యక్షులుగా నియామకం కావడం పట్ల టిడిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ బిటిని అభినందించి పూలమాలతో సన్మానించారు. టిడిపి అధిష్టానం వాల్మీకి వర్గానికి చెందిన బిటి.నాయుడును టిడిపి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ వాల్మీకులకు తామే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామనే సంకేతాలిచ్చింది. టిడిపిని నమ్ముకుని 30 ఏళ్ల నుంచి బిటి.నాయుడు సామాన్య కార్యకర్తగా కొనసాగుతూ రాష్ట్రస్థాయిలో అనేక పదవులు చేపడుతూ 2009, 2014 కర్నూలు పార్లమెంటు ఎన్నికల్లో, కర్నూలు ఎంపీ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు బిటికి అవకాశం కల్పించారు. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఛైర్మన్‌గా బిటిని ప్రభుత్వం నియమించింది. అలాగే అనంతపురం జిల్లా టిడిపి ఇన్‌ఛార్జీగా నియమించింది. రాష్ట్రంలో పార్టీకి ఆయన సేవలను గుర్తించి చంద్రబాబు నాయుడు నాలుగేళ్ల క్రితం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేశారు. గత మార్చిలో జరిగిన బడ్జెట్ సమావేశాలకు ముందు ఎమ్మెల్సీగా ఉన్న బిటి.నాయుడును శాసనమండలి ఉప నాయకులుగా నియమిస్తూ పార్టీలో మరింత ప్రాధాన్యత కల్పించారు. టిడిపి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు స్థానంలో శాసనమండలి ఉప నాయకులు బిటిని నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. మరో 9 నెలల్లో ఎన్నికలు వస్తుండగా బిటి.నాయుడు నియామకం ప్రత్యేకతను సంతరించుకుంది. ఉమ్మడి అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జీగా నాలుగేళ్ల నుంచి కొనసాగుతున్న బిటి.నాయుడు పార్టీ అభివృద్ధికి నాయకులను ఒకే తాటిపైకి తీసుకొచ్చే విధంగా కృషి చేశారని ఆ నమ్మకంతోనే పార్టీ అధిష్టానం గ్రూపుల తగాధలతో కర్నూలు జిల్లాలో టిడిపిలో అనేక తగాదాలు ఉండడం వల్ల పార్టీ నాయకులందరినీ ఒకే తాటిపైకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. జిల్లాకు సంబంధించిన నాయకులందరినీ సమన్వయ పరిచి కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యే స్థానాల్లోనూ, కర్నూలు ఎంపీ స్థానంలోనూ టిడిపి అభ్యర్థులు విజయం సాధించే విధంగా కృషి చేయాలని పేర్కొంటున్నారు. ఒకవైపు వైసిపి ఎత్తుగడలను తట్టుకుంటూ మరోవైపు కర్నూలు పార్లమెంట్ పరిధిలోని నియోజవర్గాల్లో గ్రూపులు తగాదాలతో ఉన్న పార్టీ నాయకులను ఒకే తాటిపైకి తెచ్చి పార్టీని విజయం వైపు నడిపించాల్సిన బాధ్యతను బిటి ఎంతవరకు నెరవేరుస్తారో వేచి చూడాలి.

బిటికి మిఠాయి తినిపించి సంబరాలు చేసుకుంటున్న నాయకులు

టిడిపి జిల్లా అధ్యక్షులు బిటికి సన్మానం

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎమ్మెల్సీ బిటి.నాయుడును శుక్రవారం ఆయన నివాసంలో టిడిపి ఆదోని సీనియర్ నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడారు. బీసీ సామూహిక వర్గానికి చెందిన బిటి.నాయుడును జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి బీసీల పార్టీ అన్నారు. మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మదిరే భాస్కర్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప, ఆదోని డివిజన్ మాజీ ఆత్మ ఛైర్మన్ సాంబగల్ ఫక్రుద్దీన్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్, మాజీ ఎంపిపి మురళీ, సోమశేఖర్ రెడ్డి, నారాయణపురం మాజీ సర్పంచి కర్మచప్ప, నారాయణపురం షేక్షావలీ, రాముడు, శ్రీనివాస్ ఉన్నారు.

ఓర్వలేకనే ఆరోపణలు : గుమ్మనూరు

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు అండగా ఉంటూ వైసిపి అభికృద్ధికి కృషి చేస్తున్నందుకే తనపై ఆరోపణలు వేసేందుకు కుందనగుర్తి సర్పంచి (టిడిపి) కొండా పురుషోత్తం ప్రయత్నిస్తున్నారని ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ విమర్శించారు. శుక్రవారం చిప్పగిరి గోవిందప్ప ఇంటి ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్పంచి పురుషోత్తంను వైసిపిలోకి రావాలంటూ తాను కోరానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన చేసే పనులు ఎలాంటివో ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. తనపై దుర్భాషలాడుతూ వీడియో పెట్టి ప్రాణహాని ఉందని చెప్పుకోవడం ఒక ఎత్తుగడ అన్నారు. సర్పంచి మాట విని టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ తనపై నిందలు వేయడం సరైనది కాదన్నారు. సర్పంచి ఎలాంటి వ్యక్తో ఆమె తెలుసుకోవాలన్నారు. ప్రశాంతంగా ఉన్న తమ మండలంలో లేనిపోనివి సృష్టించే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. వైసిపి కన్వీనర్ రంగస్వామి, కో కన్వీనర్ హనుమన్న, వైసిపి నాయకులు రాజన్న, బాలకృష్ణ, షేకన్న, సతీష్, సూరి, శ్రీధర్, భాస్కర్, అజయ్, నారి, గోవర్ధన పాల్గొన్నారు.

ఎస్ఐ మల్లికార్జున వివరణ : ఇరువురి ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మాట్లాడుతున్న గుమ్మనూరు నారాయణ, వైసిపి నాయకులు

ఎల్లప్ప కుటుంబానికి వైఎస్ఆర్ బీమా వర్తింపు

మంత్రాలయం : అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ మండల కార్యదర్శి ఎల్లప్ప కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం వర్తింపుతో సహాయం కింద సర్పంచి తెల్లబండ్ల భీమయ్య రూ.10 వేలు అందజేశారు. శుక్రవారం ఎల్లప్ప ఇంటికి చేరుకుని వెల్ఫేర్ అసిస్టెంట్ అనితతో కలిసి నగదును ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని తెలిపారు. మృతుడు ఎల్లప్పకు వైఎస్ఆర్ బీమా నమోదు కావడంతో రూ.లక్ష మంజూరయ్యాయని చెప్పారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు తక్షణ సహాయం కింద రూ.10 వేలు అందించామని తెలిపారు. మిగతా నగదును నామినీ ఖాతాలో జమ చేస్తామని తెలిపారు.

డిగ్రీలో ఆదరణ లేని కోర్సులేనా..?

- విద్యార్థి జీవితాలతో చెలగాటం వద్దు - జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప ఆగ్రహం

ప్రజాశక్తి - ఆదోని

మాట్లాడుతున్న జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప

ఆదోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదరణ లేని మూడు కోర్సులు పెట్టి విద్యార్థుల జీవితాలతో వైసిపి ప్రభుత్వం చెలగాటమాడుతోందని జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప విమర్శించారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసి ప్రయివేట్ విద్యారంగాన్ని ప్రోత్సహించేందుకు చూస్తోందన్నారు. గత టిడిపి ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై జిఒ ఇస్తే నాలుగేళ్లయినా అమలు చేయకుండా వచ్చే ఏడాది ఎన్నికలు వస్తాయని ఆఘమేఘాల మీద ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెచ్చామని గొప్పలు చెప్పుకునేందుకు మరో మారు జిఒ జారీ చేశారని తెలిపారు. స్థల సేకరణ చేపట్టకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిల్డింగ్ ఎక్కడా అని స్పష్టత ఇవ్వకుండానే స్థానిక వైసిపి నాయకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. డిగ్రీలో 11 కోర్సులు ఉంటాయని చెప్పి ఇప్పుడు కేవలం ఆదరణ లేని మూడు కోర్సులతో సరి చేస్తున్నారన్నారని మండిపడ్డారు. అవి కూడా భవిష్యత్తులో విద్యార్థులకు ఉపయోగం లేని కోర్సులన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సౌకర్యాలు, అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు అధ్యాపకులు కూడా లేరన్నారు. ఇన్‌ఛార్జీ ప్రిన్సిపల్‌తో పాటు ముగ్గురు అధ్యాపకులను మాత్రమే నియమించి ఇన్ని కోర్సులకు ఏ విధంగా బోధిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రాథమిక విద్యావ్యవస్థను, ఎయిడెడ్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి ఆ పాఠశాలను మూత వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యలో సంస్కరణలు తెచ్చామని చెప్పుకుంటున్న వైసిపి నాయకులు పురపాలక పాఠశాలల్లో పదో తరగతి ఫలితాలు ఎందుకు దిగజారాయని నిలదీశారు. జనసేన నాయకులు రాజశేఖర్, రేణువర్మ, నెల్లిబండ రాజశేఖర్, పులి రాజు, ప్రకాష్, శ్యాం పాల్గొన్నారు.

మహారాజ శ్రీ డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిలు జడ్జిగారి కోర్టులో

O.S.36/2020

జె.నవీనేపాటి. ...వాది

V/s

D4 :- కె.రాజేశ్వరి భర్త సతీష్ కుమార్ తగుపర్తి (గ్రామం), ఉరవకొండ (మండలం). Now R/o at బోయ బొంతిరాళ్ళ (గ్రామం), క్రిష్ణగిరి (మండలం).

D5 :- జె.సావిత్రి భర్త మల్లికార్జున మూతుకూరు (గ్రామం), దేవనకొండ (మండలం).

D6 :- జె.నాగలక్ష్మి భర్త చంద్రశేఖర్ కైరుప్పల (గ్రామం), ఆస్పరి (మండలం).

...ప్రతివాదులు

దావా సమను

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదులు అయిన మిమ్ములను 1వ ప్రతివాది చనిపోయినందున వారసులుగా చేర్చినందున సదరు దావా వాయిదా 19-07-2023న వున్నది. సదరు తేదిన ఉదయం 10.00 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయి ఏమైన ఆక్షేపణలు వున్న యెడల మీరు గాని, మీ తరపు వకీలు గారు గానీ హాజరు అయి ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలయజేసుకొనవచ్చును. రానిచో సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 19-07-2023

M. NAGABUSHANA REDDY, MA, LLB
A.SREEDHAR, BSc, LLB
V.Ravi Prakash, B.A, LLB
S.Heena Begum, B.com (Comp) LLB
అర్జీదారు పరం న్యాయవాదులు,
Dhone-518222, Nandyal (Dt), A.P.
Mobile : 9440294133

ప్రజాశక్తి
శనివారం 01 జులై 2023

కూర'గాయాలు'

- భారీగా పెరిగిన ధరలు - రూ.130కు చేరిన టమోటా ధర - బెంబేలెత్తుతున్న సామాన్యులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కూరగాయాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. టమోటా ధర ఏకంగా రూ.130కు చేరింది. భారీగా పెరిగిన ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు...

కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. వంటింటికి చేరకముందే ధరలు ఉడుకుతున్నాయి. అకాల వర్షాలు కూరగాయల దిగుబడిపై ప్రభావం చూపాయి. వడగళ్ల వర్షాలకు కూరగాయలు కుళ్లిపోయి పంటలు దెబ్బతిన్నాయి. మరోవైపు ఎండలు కూడా మండిపోవడంతో కూరగాయల సాగుపై ప్రభావం పడింది. ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న కూరగాయల ధరలు కుత కుత ఉడుకుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మధ్య తరగతి కుటుంబాలు కూరగాయలు చూస్తేనే వణికిపోయే పరిస్థితి వచ్చింది. ఏ కూరగాయల ధర చూసినా కిలో వందకు పైగానే పలుకుతున్నాయి.

అన్ని వంటకాల్లో తప్పనిసరిగా ఉపయోగించుకునే టమోటా కిలో రూ.130కు చేరింది. మిర్చి ధర రూ.120కి చేరుకుంది. కిలో వంకాయలు రూ.46, కాకరకాయలు రూ.60, క్యాలిఫ్లవర్ రూ.56, క్యారెట్ రూ.56, బీన్స్ రూ.100కు విక్రయిస్తున్నారు. కిలో చిక్కుడు కాయలు రూ.90కి అమ్ముతున్నారు. ధరల పెరుగుదల రైతులకు ఊరటనిచ్చినా వినియోగదారులు మాత్రం విలవిల్లాడుతున్నారు. పప్పుల ధరలతోపాటు ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతుండగా జిల్లాలో సామాన్యులు నేత కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. జిల్లాలో ఈ సారి పలు ప్రాంతాల్లో కూరగాయల సాగు తగ్గిపోయింది. ఇతర రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రవాణా చార్జీలతో మరింత అదనపు భారం పడుతోంది. అధిక ఎండలతోపాటు అకాల వర్షాలు, వడగళ్లతో కూరగాయల సాగు దెబ్బతింది. బోరు బావులు, సౌకర్యం ఉన్న రైతులు మళ్లీ కూరగాయల సాగును వెంటనే ప్రారంభించినా దిగుబడి ఆలస్యం కావడంతో వచ్చిన ధిగుబడికి డిమాండ్ ఎక్కువగా ఉంది. నెల రోజుల క్రితం టమాట, మిర్చి, బెండకాయలు, దొండకాయలు, వంకాయలు, ఆలుగడ్డలు, బీరకాయ, చిక్కుడు కాయలు ఒక్కసారిగా మూడింతలు పెరిగాయి. సాధారణంగా ఏ కూరగాయలైనా కిలో రూ.80 నుంచి రూ.100 వరకు ధర పలుకుతున్నాయి. దీంతో ప్రతీనెల ఒక సామాన్య కుటుంబంపై నెలకు కనీసం అదనంగా రూ.1500 వరకు భారం పెరిగింది.

అధిక ధరలతో తగ్గిన వ్యాపారం

కూరగాయల ధరలు పెరగడంతో వ్యాపారాలు పడిపోతున్నాయి. దీంతో కూరగాయలనే నమ్ముకున్న చిరు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో కంటే తక్కువగా కూరగాయలు కొనుగోలు చేస్తున్నారని వ్యాపారులు వాపోతున్నారు. మార్కెట్‌కు ఎవరైనా వస్తే రెండు, మూడు రకాల కూరగాయలు కొనుగోలు చేసేవారని, ఒక రకం కూరగాయలతోనే సరిపెట్టుకుంటున్నారని, ఆది కూడా తక్కువ మోతాదులో కొంటున్నారని వ్యాపారులు తెలిపారు.

వందకు 3 రకాలూ రావడం లేదు

వంద తీసుకుని రైతు బజార్‌కు వెళ్తే సరిగ్గా మూడు రకాల కూరగాయాలు కూడా రావడం లేదు. పెరిగిన కూరగాయల ధరలతో ఏ కూరగాయలూ కొనే పరిస్థితి లేదు. మొన్నటి వరకూ ఎండదెబ్బకు భయపడితే ఇప్పుడు కూరగాయాల ధరలు మండిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూరగాయల ధరలు అదుపులో ఉంచాలి.

- బొల్లు ప్రసాద్ బాబు, పెద్ద గుమ్మడాపురం, కొత్తపల్లి మండలం.

ప్రగతి పథంలో నియోజకవర్గం

- గ్రామ సచివాలయం, ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవంలో మంత్రి బుగ్గన
- 100 పడకల ఆస్పత్రి, బీసీ,ఎస్సీ నివాస పాఠశాల నిర్మాణ పనుల పరిశీలన
- మంత్రి సమక్షంలో 30 కుటుంబాలు వైసిపిలోకి

ప్రజాశక్తి-డోన్

డోన్ నియోజకవర్గం ప్రగతి పరుగులు పెడుతోందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం డోన్ మండలంలోని యు.కొత్తపల్లిలో నిర్మించిన గ్రామ సచివాలయం,వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాలను మంత్రి బుగ్గన ప్రారంభించారు. రూ.17.5 లక్షలతో ఆరోగ్య కేంద్రం,రూ.40 లక్షల వ్యయంతో గ్రామ సచివాలయాలను అత్యాధునిక సదుపాయలతో తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు. కొత్తపల్లి సెంటర్ నుంచి ప్రారంభోత్సవ వేదిక వరకూ మంత్రి బుగ్గనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమక్షంలో డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్ కుమార్ వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రారంభోత్సవానికి గుర్తుగా మంత్రి బుగ్గన వైద్య కేంద్రం ప్రాంగణంలో ఒక మొక్కను నాటారు. గ్రామ సచివాలయాన్ని మంత్రి బుగ్గన నేతృత్వంలో యు.కొత్తపల్లి గ్రామ సర్పంచ్ శ్రీవిద్య ప్రారంభించారు. వైద్య కేంద్రం, సచివాలయం మధ్యలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో మంత్రి బుగ్గన ప్రజల నుంచి పలు రకాల సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు. వాటిలో అప్పటికప్పుడే పరిష్కారమయ్యే అంశాలపై అధికారులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రైతులకు రాయితీపై అందించే విత్తనాలు, వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. అనంతరం యు.కొత్తపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు మంత్రి బుగ్గన ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని కండువా కప్పి మంత్రి బుగ్గన ఆహ్వానించారు. అనుకున్నది అనుకున్నట్లు జరిగితే డోన్ 100 పడకల ఆస్పత్రి ఒక మోడల్ ఆస్పత్రిగా మారుతుందని మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. ప్రభుత్వ భవనాల ప్రారంభో త్సవాల అనంతరం డోన్ లో వేగంగా జరుగుతున్న 100 పడకల ఆస్పత్రి పనులను మంత్రి పరిశీలించారు. సమయం నిర్దేశించుకుని త్వరలోనే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రిలోని ప్రతి విభాగాన్ని పరిశీలిస్తూ పలు సూచనలిచ్చారు. ఆస్పత్రి పక్కనే నిర్మిస్తోన్న బీసీ నివాస పాఠశాలకు సంబంధించిన పనులనూ మంత్రి పరిశీలించారు. నిర్మిస్తున్న ప్రాంగణమంతా కలియతిరుగుతూ ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు,అధికారులకు చేయవలిసిన మార్పులకు సంబంధించి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, కో ఆప్షన్ మెంబర్ హుస్సేన్, ఆర్డీవో వెంకట్ రెడ్డి,డోన్ మాజీ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ రామ చంద్రుడు,గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

:సచివాలయం,ఆరోగ్య కేంద్రాలను ప్రారంభిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ఖరీఫ్ పంటల బీమా విడుదల

ప్రజాశక్తి - కొత్తపల్లి

గత సంవత్సరం ఖరీఫ్ సీజన్లో మొక్కజొన్న పంటలు వేసి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం బీమా పరిహారం విడుదల చేసిందని మండల వ్యవసాయ అధికారి మహేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతులందరూ తమ సచివాలయాల వద్ద సంబంధిత అధికారులను కలిసి తమ పేర్లు చూసుకోవాలన్నారు. మంజూరైన రైతుల జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే జూలై నెల 4వ తేదీ లోపు రైతు భరోసా కేంద్రం నందు రైతులు సంప్రదించవచ్చు అని తెలిపారు. **పాములపాడు :** మండలంలోని రైతులకు గత ఖరీఫ్‌లో సరైన పంటలు రాణి రైతులకు పంట బీమా మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి పణీశ్వర్ రెడ్డి తెలిపారు. మండలంలో 6083 మంది రైతులకు పంట బీమా విడుదలైనట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న, పత్తి, తదితర పంట లకు నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. **పగిడ్యాల:** మండలంలోని ఉల్లి, పత్తి పంటలకు పంట బీమా నిధులు మంజూరు అయ్యావని మండల వ్యవసాయ అధికారి జ్యోతి కుమార్ శుక్రవారం తెలిపారు. మండలంలోని 364 మంది రైతులకు పంట బీమా మంజూరు అయిందన్నారు. రూ 48,65000 పంట బీమా కింద నిధులు మంజూరయ్య అన్నారు. త్వరలో రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. **ఆళ్లగడ్డ :** ఖరీఫ్ 2022కు సంబంధించి ఇన్సూరెన్స్ పరిహారం మంజూరు అయిందని వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. రైతులు తమ సందేహాలను సమీప గ్రామ రైతు భరోసా కేంద్రాలలో ఈనెల 4వ తేదీ లోపు తెలపాలన్నారు.

విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోకుంటే.. మరో విద్యుత్ ఉద్యమం

జిల్లావ్యాప్తంగా సబ్ స్టేషన్‌ల ఎదుట ధర్నాలు

ప్రజాశక్తి - నంద్యాల : పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించు కోకపోతే, విద్యుత్ డిస్కంల ప్రైవేటీకరణను ఆపకపోతే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే 2024 ఎన్నికల్లో షాక్ ఇస్తారని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా పెంచిన విద్యుత్ సర్ చార్జీలను, ట్రూ అప్ ఛార్జీలను ఉపసంహరించు కోవాలని కోరుతూ విద్యుత్ సబ్‌స్టేషన్ల కార్యాల యాల ముందు ఆందోళనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో నంద్యాల పట్టణంలో విద్యుత్ కార్యాలయం ముందు గంటపాటు నిరసన తెలిపి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ అధికారులకు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా.. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు, పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ, కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, పట్టణ కమిటీ సభ్యులు మాదాల శ్రీనివాసులు, అవుకు లక్ష్మన్న, శివ, వీరసేన, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్‌తో పాటు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పెరిగిన విద్యుత్ బిల్లులతో జనం ఇబ్బందులు పడుతున్నారని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రణధీర్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని ధర్నా నిర్వహించి విద్యుత్ ఏఈ రమేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దుబాటు చార్జీల విధానాన్ని రద్దు చేయాలన్నారు. ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీల వసూలు నిలిపివే యాలన్నారు. స్మార్ట్ మీటర్లను పెట్టరాదని, డిస్కములను ప్రైవేటీకిం చరాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు చార్జీల పేరుతో మూడు పోట్లు పొడిచిందన్నారు. ఇప్పటివరకు రెండేళ్ళకు మూడు ఏళ్లకు కరెంటు చార్జీలు పెంచేవారన్నారని, ఇప్పుడు ఆ విధంగా కాకుండా ఎలా పడితే అలా కరెంటు చార్జీలు పెంచుతున్నార న్నారు. ప్రతి ఇంటికి, షాపుకు స్మార్ట్ మీటర్లు బిగించబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామ్ నాయక్, సురేంద్ర, నాగేశ్వరరావు, మా భాష, మహమ్మద్, రవి, అంబయ్య, సామేలు, రాజు, కిరణ్, కార్మికులు పుల్లయ్య, శ్రీను, రవి, ఘోరా, తదితరులు పాల్గొన్నారు. **డోన్:** రాష్ట్ర ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన ట్రూ అప్, సర్దుబాటు చార్జీల భారంతో జనానికి కరెంటు బిల్లులతో షాక్ కొట్టిస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలతో కలిసి సిపిఎం మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధమవుతుందని సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు నక్కిశ్రీకాంత్, కె.నాగరాజులు హెచ్చరించారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ డివిజన్ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరెంటు బిల్లులతో జనానికి షాక్ కొట్టిస్తోందని అన్నారు. పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతు న్నారని రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై పోట్లు పొడుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లలో పాలనలో 25వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిన మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం విద్యుత్ డిఈకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామనగర్,తారకరామ నగర్ సిపిఎం శాఖ కార్యదర్శి,షమీం బేగం,అక్బర్ బాషా, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షు లు అశోక్, ఐద్వా పట్టణ నాయకులు గౌసియా,మాదేవి,ఎస్ఎఫ్ఐ, డివై ఎఫ్ఐ నాయకులు రామలింగం,మాబు,సురేష్,త్రినేంద్ర, మహేష్, సిపిఎం నాయకులు సుధాకర్,మనోహర్, జయ చంద్ర,వెంకన్న తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** రైతులకు మీటర్లు బిగించే జీవో నెంబర్ 22న తక్షణమే రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ సబ్స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సోమన్న, నాయకులు బాలయ్య మాట్లాడారు. తక్షణమే విద్యుత్ ఛార్జీలు తగ్గించి రైతులకు ఉచిత కరెంటు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల యేసు, రవణమ్మ, ఆనంద గౌడ్, రామకృష్ణ, రామ్మూర్తి, రామచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్థలను ప్రైవేటుకరించడం, విద్యుత్ సబ్సిడీని ఎత్తివేత, తదితర సమస్యలపై బండి ఆత్మకూరు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి డేవిడ్ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులురాజు, రాజశేఖర్, జయన్న, తదితరులు పాల్గొన్నారు. **తరువాయి 6లో..**

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్

వైసిపిలో చేరిన శాంతిరామ్ విద్యా సంస్థల అధినేత

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా కేంద్రంలో బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ శాంతిరామ్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎం. శాంతిరాముడు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శాంతి రాముడికి ముఖ్యమంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.

శాంతిరాముడుతో పాటు ఆయన తనయుడు శివరామ్ వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షు లు, ఎమ్మెల్యే కాటసాని రామ్‌భూపాల్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానం దరెడ్డి, ఎమ్మెల్సీ పి.రామ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వైసిపిలో చేరిన తండ్రి కొడుకులు శాంతిరాముడు, శివరాం, చిత్రంలో ఎంపీ,ఎమ్మెల్యేలు , తదితరులు

మంత్రి దంపతులకు స్వామిఅమ్మవార్ల చిత్రపటాని అందజేస్తున్న అధికారులు

మల్లన్నను దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి దంపతులు

ప్రజాశక్తి - శ్రీశైలం

భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు దర్శించు కున్నారు. మూడు రోజుల పర్యటనకై శ్రీశైలం వచ్చిన మంత్రి క్షేత్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. శుక్రవారం నాడు స్వామి అమ్మవాలను దర్శించుకునేందుకు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి లవన్న, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేదపండితులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని వేద ఆశీర్వచన మం డపంలో వీరికి వేద పండితులు వేద ఆశీర్వచనం పలకగా శేష వస్త్రాలను ప్రసాదాలను జ్ఞాపికను ఆలయ అధికారులు అందజేశారు.

100 శాతం సంక్షేమ పథకాలు అమలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న సురక్ష పేరుతో ప్రజలకు వంద శాతం పథకాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజవర్గంలో ఈ కార్యక్రమం జూలై 1 నుంచి ప్రారంభం కానుందన్నారు. తనతో పాటు సచివాలయం సిబ్బంది, అధికారులు, పార్టీ నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిశీలకులు నరసింహ రెడ్డి, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, ఆళ్లగడ్డ టౌన్ వైఎస్ఆర్సీపీ కన్వీనర్ గోట్లూర్ సుధాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోపవరం నర్సింహా రెడ్డి , గంగుల రామిరెడ్డి, గూబగుండం సుబ్బారెడ్డి, బత్తుల కృష్ణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బాల్య వివాహాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి

- అధికారులతో సిఎస్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

బాల్య వివాహాలను నియంత్రించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల అధికారులను సూచించారు. శుక్రవారం సిఎస్ కార్యాలయం నుంచి వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి బాల్యవివాహల నియంత్రణ, పాఠశాలల్లో నాడు నేడు పనులు, ప్రాధాన్యత భవనాలు, జగనన్నకు చెబుదాం – జగనన్న సురక్ష అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఆయా అంశాలలో ప్రగతి సాధనకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. ఎన్ సిడి సిడి సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ఆర్థికేతర వినతులు సంతృప్తి స్థాయి పెంచేలా నాణ్యతతో సత్వరం పరిష్కరించాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం పక్కాగా జిల్లాలో అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అధికారులు

బలపాలతిప్పని వీడని పెద్దపులి భయం

ప్రజాశక్తి - కొత్తపల్లి

జానాల గూడెం బలపాలతిప్ప గ్రామస్తులకు పెద్దపులి భయం వెంటాడుతోంది. పెద్దపులి ఎప్పుడు వస్తుందో అని రాత్రంతా జాగరణ చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులకు ఛాలెంజ్‌గా మారింది. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకొని పగలు, రాత్రి కాపలా కాస్తూ విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం సమయంలో ప్రత్యేకంగా స్పెషల్ పార్టీ పోలీసు లనూ గ్రామంలో వచ్చారు. అనంతరం వారు మాట్లా డుతూ గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ అధికా రులతో కలిసి పోలీసులు రాత్రంతా గ్రామంలోనే ప్రజలతో కలిసి ఉంటారన్నారు. ఎవరికి పెద్ద పులి కనిపించినట్లు తెలిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ ఫారెస్ట్ అధికారులు

మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

నేడు మున్సిపల్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-డోన్

పట్టణంలోని రూ5.5 కోట్లతో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయాన్ని శనివారం నాడు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభిస్తారని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. పట్టణంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి. జాకీర్ హుస్సేన్,కౌన్సిలర్ సాధిక్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

జెసిఎస్ మున్సిపాలిటీ ఇంచార్జీగా అబూబకర్

ప్రజాశక్తి - నందికొట్కూరు

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జేసీయస్ మండల ఇంచార్జ్‌లను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. శాప్ చైర్మన్ యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో జేసీయస్ పట్టణ మున్సిపాలిటీ ఇంచార్జిగా అబుబక్కర్‌ను నియమించిన్నట్లు సమా చారం. శుక్రవారం అబుబక్కర్ విలేకరులతో మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ ఎప్పుడు సముచిత స్థానం కల్పిస్తుందని, తనకిచ్చిన బాధ్యతను కర్తవ్యంగా భావించి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

కుక్కల దాడిలో కృష్ణ జింక మృతి

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని మాచినేనిపల్లి చిన్న చెరువులో కుక్కల దాడిలో కృష్ణ జింక మృతి చెందినట్లు రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. చిన్న చెరువు ప్రాంతంలో కొందరు రైతులు పంట పొలాల్లో పనులు చేస్తూ ఉండగా వారికి కృష్ణ జింక కళేబరము కనిపించిందన్నారు. వెంటనే ఫారెస్ట్ సెక్షన్ అధికారులు జింక కళేబరాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందన్నారు.

మృతి చెందిన జింక కలేబరాన్ని పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు

హుండి లెక్కిస్తున్న దృశ్యం

కొత్తూరు సుబ్బరాయుడి హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం కొత్తూరు సుబ్బారాయుడు స్వామి హుండీ లెక్కింపు శుక్రవారం నిర్వహించారు. జిల్లా దేవాదాయ శాఖ తనిఖీ అధికారి శశి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన లెక్కింపు చేశారు. మార్చి 27 నుండి జూన్ 30 వరకు రూ.20 లక్షల 72 వేల 534 నగదు, ఆరు గ్రాముల బంగారం, ఒక కేజి 505 గ్రాముల వెండిని భక్తులు కానుకల రూపంలో సమర్పించడం ద్వారా వచ్చినట్లు ఆలయ ఇఒ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది సుబ్బారెడ్డి, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, వీరయ్య,కృష్ణారెడ్డి, శివరామరెడ్డి, నందివర్గం బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

అరెస్టులు సిగ్గుచేటు సిపిఎం

ప్రజాశక్తి - కొత్తపల్లి

రైతుల సమస్యలు పరిష్కరిం చాలని విజయవాడ లో ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ధర్నాకు వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులను రైతులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం సిగ్గుచేటని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య ప్రభుత్వమే అయితే రైతు సంఘం నాయకులతో చర్చించి వారి సమస్యలను వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు ఎన్ స్వాములు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం నాడు కొత్తపల్లి పోలీసులు సిపిఎం నాయకులు ఎన్ స్వాములు అక్రమ అరెస్టును ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు నిర్బంధం ద్వారా పరిపాలన సాగి స్తోందన్నారు. పరిశ్రమలు, జాతీయ రహదారుల్లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయపరమైన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పోలీస్ స్టేషన్లో సిపిఎం నాయకులు

మసీదు స్థలంలో అక్రమ కట్టడాలను ఆపండి

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్యాపిలి పట్టణంలో జామియా మసీద్ స్థలములో అక్రమంగా ఇల్లు కడుతూ దౌర్జన్యంగా పాల్పడుతున్నారని చర్యలు తీసుకోవాలని జామియా మసీద్ కమిటీ స్థానిక పోలీస్ స్టేషన్లో జామియా మసీద్ కమిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఎరువులను అందుబాటులో ఉంచాలి

- జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రైతులకు ఎల్లవేళలా ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు అన్నారు. మండలంలోని పాత కందుకూరు గ్రామంలోని ఆర్‌బికె కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డ్‌లను పరిశీలించారు. డిఎపి నిల్వలను పరిశీలించి రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. కౌలుకు తీసుకున్న ప్రతి రైతు కౌలు కార్డు పొందాలన్నారు. అనంతరం క్రాప్ ఇన్సూరెన్స్ లిస్టును పరిశీలించారు. రైతులకు సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆయన వెంట ఏడిఏ రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, వైకాపా నాయకులు గంగుల రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఆర్బికేలో ఎరువులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారున్ని అభినందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

క్రీడాకారుడిని అభినందించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించిన పట్టణంలోని 6వ వార్డు నాయిబ్రాహ్మణ వీధికి చెందిన బూర్గల సాయిసుమంత్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అభినందించారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో క్రీడాకారుడిని అభినందించి ప్రశంశా పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్ సురేష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిఓ దాస్

పైపులైన్ పనులను పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

నెహ్రూ నగర్ నుంచి ఓర్వకల్లు వరకు పైపు లైన్ నిర్మాణం పనులను నెహ్రూ నగర్ గ్రామంలో పరిశీలించడం జరిగిందని ఆత్మకూర్ ఆర్డీవో మిర్యాల దాసు అన్నారు. శుక్రవారం పగిడ్యాల తహశీల్దార్ కార్యాలయంలో విలేకరులతో ఆర్డిఓ మాట్లాడారు. ఏపిఐఎస్ సమీపాన ఇండస్ట్రియల్ హబ్ కోసం నెహ్రూ నగర్ సమీపాన శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను పైపుల ద్వారా తరలించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ స్థలాల గుండా రహదారుల వెంట నందికొట్కూరు మీదుగా ఓర్వకల్లు వరకు తీసుకెళ్లడం జరుగుతుందని, పరిశ్రమలు ఏర్పడడం వల్ల ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ భారతి పాల్గొన్నారు.

విఆర్‌ఏ మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని మద్దూరు గ్రామ విఆర్‌ఏ కసినేని సంజన్న(59) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ సుభద్రమ్మ, విఆర్‌ఓలు వెంకట్రామి రెడ్డి,పద్మశేఖర్, విఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ గఫార్ లు శుక్రవారం గ్రామానికి చేరుకొని సంజన్న మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబీకులకు తమ ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసారు.అనంతరం అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వ సహాయం క్రింద రూ.25 వేల నగదును అందజేశారు. కార్యక్రమం లో విఆర్‌ఏలు వేణు,నరసింహ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పాములపాడులో నేటి నుండి జగనన్న సురక్ష

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం నుండి నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో గోపికృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు పొందలేని వారు ఉంటే వారు లబ్ధి పొందేందుకు సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. అదేవిధంగా 11 రకాల సర్టిఫికెట్లు సర్వీస్ ఛార్జి లేకుండా వాలంటీర్ల ద్వారా ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. మండలంలో మిట్ట కందల, ఇస్కాల, చెలిమిల్ల గ్రామాల్లో సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు.

రసాభాసగా మున్సిపల్ సమావేశాలు

కౌన్సిల్ సమావేశంలో చైర్ పర్సన్ షేక్. మాబున్నిసా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలో పలు వార్డులలో అభివృద్ధి పనులకు టెండర్లు ఖరారు అయినా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని వారిని పిలిపించి మాట్లాడాలని లేకుంటే బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని పలువురు కౌన్సిలర్లు వాపోయారు. శుక్రవారం నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ షేక్. మాబున్నిసా అధ్యక్షతన జరిగింది. అ జెండాలోని అంశాల న్నిటికీ వార్డు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం తమ వార్డులలోని సమస్యలపై స్వపక్ష సభ్యులే కౌన్సిల్‌లో చైర్మన్‌ను కౌన్సిలర్లు నిలదీశారు. కౌన్సిలర్ కృష్ణమోహన్ తన వార్డ్‌లో పనులే జరుగడం లేదని, పనులు మంజూరైనా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడానికి కారణాలు తెలుపాలని నిలదీశారు. తన వార్డ్ లో డ్రైనేజీ కాలువలు తీయడం లేదని, కుక్కల బెడద ఎక్కువగా ఉందని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని 8 వ వార్డ్ కు చెందిన కౌన్సిలర్ వార్డ్ సమస్యలను ఏ కరువు పెట్టారు. జగజ్జనని ఏరియాలో పన్నులు వేయకపోవడంతో ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురవు తున్నాయని, అక్రమంగా కట్టడాలు జరుగుతున్నాయని సచివా లయం సిబ్బంది ఏమి చేస్తున్నారని 6వ వార్డుకు చెందిన పురంధర్ కౌన్సిల్ లో సమస్యలు లేవనెత్తారు. ఇదిలా ఉండగా నంద్యాల పట్టణంలో వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని టిడిపి సభ్యులు మాబు వలి కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా అధికార పార్టీకి చెందిన సభ్యులు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ఆక్రమణకు గురయ్యాయని కౌంటర్ ఇచ్చారు.

అజెండాలో లేని అంశాలను చేర్చారని మున్సిపల్ చైర్మన్ ఆగ్రహం

- చైర్మన్ రామలింగారెడ్డి కౌన్సిల్ సమావేశం నుండి వాకౌట్

ఆళ్లగడ్డ : పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహిం చిన కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. ముందుగా రూపొందించిన అజెండాలో కొత్త అంశాలు జోడించడంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్, కమిషనర్

గతంలో తాను సూచించిన ప్రతిపాదనలు ఏమయ్యాని ప్రశ్నించారు. ఈ అంశంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. 30న సర్వసభ్య సమావేశం నిర్వహిస్తుంటే 17వ తేదీ నాటి అంశాలను అజెండాలో చేర్చడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. మున్సిపాలిటీ వేలంపాటలకు సంబంధించి ఎక్కువ హక్కుల పొందిన గుత్తేదారులు ప్రజల నుంచి అధికంగా పనులు వసూలు చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. గతంలో తాను ఈ సమస్యను మున్సిపల్ అధికారుల దష్టికి తీసుకెళ్లిన స్పందన లేదన్నారు. నిబంధనల మేరకే అజెండాను రూపొందిం చినట్లు కమిషనర్ వివరించారు. ఈ సమావేశంలో ఏఈలు సురేంద్ర, మదన్, బాలస్వామి కౌన్సిలర్లు గొట్లూరు సుధాకర్ రెడ్డి, బాలబ్బి, వెంకట సుబ్బమ్మ, సుభాషిని, కో ఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

నగర పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి

- నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి

బేతంచర్ల : బేతంచర్ల నగర పంచాయతీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పట్టణ అభివృద్ధికి అందరి సహకారంతో అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని బేతంచర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు అన్నారు. నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నాడు చైర్మన్ చలం రెడ్డి అధ్యక్షతన కౌన్సిలర్ల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నగర పంచాయతీ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్ నాయక్ సర్వసభ్య సమావేశపు అజెండాను ప్రవేశపెట్టి వివరించారు. అజెండాలను ఉద్దేశించి కమిషనర్ వివరణ ఇస్తూ బేతంచెర్ల పట్టణంలో ఎన్జీవోస్ కాలనీ లో గల పార్కు దగ్గర బుద్ధుడి విగ్రహం ఏర్పాటు, కొత్త బస్టాండ్ దగ్గర సంజీవ్ నగర్ కాలనీలో సీసీ కాలువ నిర్మాణం కొరకు, పట్టణంలోని బ్రహ్మం స్వామి గుడి వరకు సిసి రోడ్డు నిర్మాణము, బేతంచెర్ల పట్టణ అభివృద్ధికి టెండర్లపై తీర్మానం కోరారు. 13వ వార్డులో 8 నుంచి 10 రోజులకొకసారి తాగునీరు వస్తున్నా యని మహిళలు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ ఎన్ కుమారి, 19వ వార్డు కౌన్సిలర్ పర్వీన్ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం జరుగుతుందని కౌన్సిలర్లకు చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి శ్రీదేవి, శానిటైజర్ అధికారి రాజేష్,వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, పర్వీన్, కో ఆప్షన్ ఎల్లయ్య, కౌన్సిలర్లు కొమ్ము మధు, డి హుస్సేన్‌మ్మ, ఎన్ కుమారి, చింతల నాగిరెడ్డి, రాంగోపాల్, ఆంజనేయులు, ఆదిలక్ష్మి, ముబీనా, జయలక్ష్మి నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ చలం రెడ్డి

లయన్స్, రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్య వర్గంతో అతిధులు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల లయన్స్ క్లబ్ 2023- 24వ సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక బాలాజీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా పీ.వీ. సుధాకర్ రెడ్డి, కార్యదర్శిగా సోమేశుల నాగరాజు, కోశాధికారిగా మామిళ్ల నాగరాజు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు డాక్టర్. జి.రవి కృష్ణ నూతన కార్య వర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా లయన్స్ క్లబ్‌లో చేరిన 10మంది సభ్యులతో లయన్స్ మాజీ గవర్నర్ నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించగా, మాజీ లయన్స్ గవర్నర్ డాక్టర్ బాల మద్దయ్య కీలక ఉపన్యాసం చేస్తూ లయన్స్ సేవా తత్పరతతో, అంకితభావంతో నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని ప్రకటించారు. అనంతరం గౌరవ అతిథిగా పాల్గొన్న లయన్స్ క్లబ్ రాష్ట్ర మాజీ చైర్మన్ ఎ.వి.అర్. ప్రసాద్, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు,రాష్ట్ర ఐ.ఎమ్.ఎ.అధ్యక్షులు డాక్టర్. రవి కృష్ణ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నంద్యాల లయన్స్ క్లబ్ విస్తృతం చేస్తుందని, భవిష్యత్తులోనూ నిర్వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ కసెట్టి చంద్రశేఖర్, నంద్యాల లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు బవిరి శెట్టి శ్రీకాంత్, రవి ప్రకాష్,కశెట్టి వేణుమాధవ్, భవనాసి నాగ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ నూతన సభ్యుల ప్రమాణం

నంద్యాల జిల్లా రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం నంద్యాల పట్టణంలోని జయంత్ వెజ్ వరల్డ్‌లో ఘనంగా జరిగింది. రోటరీ క్లబ్ నంద్యాల జిల్లా అధ్యక్షులుగా కరుణామయ, విద్య సంస్థల చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు దండే దస్తగిరి, కార్యదర్శిగా సురేంద్ర, ఉపాధ్యక్షులుగా ఎన్సీ మోహన్ రెడ్డి, విశ్వనాథ్, సహాయ కార్యదర్శులుగా ప్రసాద్ రెడ్డి జోగారావు, కోశాధికారిగా బాలకృష్ణలు ప్రమాణస్వీకారం చేశారు. పిడిజి రామలింగారెడ్డి చేత అధ్యక్ష, కార్యదర్శులను ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణం చేస్తున్న దండే దస్తగిరి

పిడిజి శ్రీరామ్ మూర్తి చేత అసిస్టెంట్ గవర్నర్‌గా నియమితులైన విజయభాస్కర్ రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. పిడిజి చెన్నపు రెడ్డి రోటరీ క్లబ్‌లో నూతనంగా చేరిన సభ్యులను ఆహ్వానించారు. నూతన నంద్యాల జిల్లా రోటరీ క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నంద్యాల జిల్లాలో వివిధ సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ తరఫున ఆర్థికంగా వెనుకబడిన వారికి అందించడం జరుగుతుందన్నారు. రోటరీ ఇంటర్నేషనల్ నుంచి అందించే సహాయ సహకారాలను నంద్యాల జిల్లాలో ఉన్న ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. త్వరలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ టెస్టింగ్ సెంటర్‌ను నంద్యాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, ఇన్నర్ వీల్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

నీటి మడుగులో దిగి నిరసన తెలుపుతున్న ధర్మవరం సుబ్బారెడ్డి

నీటి మడుగుల్లో తిరిగితే మంత్రికి బాధలు కనిపిస్తాయి

- డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్

నీటి మడుగుల్లో మంత్రి తిరిగితే ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు కనిపిస్తాయని డోన్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం డోన్ పట్టణంలోని నల్లగుట్ట శ్రీరామ్ నగర్ ప్రాంతాల్లో నిట మునిగిన కాలనీలో టిడిపి ఇన్చార్జ్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. శ్రీరామ్ నగర్ లోని బుగ్గన స్విమ్మింగ్ పూల్ అంటూ ప్లకార్డులను కార్యకర్తలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ నల్లగుట్ట శ్రీరామ్ నగర్ కాలనీల రోడ్లు నీటి మడుగులుగా మారినా మంత్రికి కనిపించవా అని ప్రశ్నించారు. మంత్రి బుగ్గన హైవే రోడ్ల మీద తిరుగుతూ అభివృద్ధి చేస్తున్నానంటూ గొప్పలు చెప్పుకోవడం కాదు నీటి మడుగుల రహదారిలోకి వస్తే పరిస్థితులు తెలుస్తాయన్నారు. వెంకటనాయుని పల్లె రోడ్డు ప్రారంభించిన నెలకి నాణ్యత లోపంతో వర్షంలో కొట్టుకుపోయిందని సుబ్బారెడ్డి మండిపడ్డారు. నీట మునిగిన శ్రీ రామ్ నగర్ నల్లగుట్ట కాలనీ ప్రజలకు టిడిపి అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు సీఎం శ్రీనివాసులు, టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

ఎరుకల కాలనీలో గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

జగనన్న సురక్ష పథకంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని కుటుంబం ఉండదని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు మజారా గ్రామమైన ఎరుకల కాలనీలో 105వ రోజు గడపగడపకు మన ప్రభుత్వము నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిన్న సంజీవరెడ్డి, బండి ఆత్మకూరు సర్పంచ్ ఎరుకలు సంధ్య, మాజీ మండల అధ్యక్షుడు దేసు వెంకటరామిరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు మల్లు రాజశేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, డీలర్ సుంకన్న, ఎమ్మెల్యేకు, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డిలకు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగితెలుసుకున్నారు. ఒకటో తేదీ ప్రారంభి స్తున్న జగనన్న సురక్ష ద్వారా అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారికి లబ్ధి పొందేందుకు మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో వాసుదేవగుప్త, పిఆర్‌ఏఈ వెంకటయ్య, ఆర్డబ్ల్యూస్ లక్ష్మీనరసింహ, హౌసింగ్ ఏఈ సుంకిరెడ్డి, వెలుగు ఏపిఎం రాజశేఖర్ రెడ్డి, వైకాపా నాయకులు ఉప సర్పంచ్ అవటాల నాగేశ్వర్ రెడ్డి, వీఆర్వో ఏసు పాదం, పంచాయతీ కార్యదర్శి నటరాజ్, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : తాము కులం, మతం,వర్గం,పార్టీ అనే వివక్ష చూపకుండా ప్రతీ పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించామని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆర్ కృష్ణాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో

ఎమ్మెల్యేకు పూల బోకే ఇస్తున్న ఎంపీపీ

ఎంపీడీవో మహబూబ్ ఖాన్, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, ఆళ్ళగడ్డ మండలం వైయస్సార్సిపి కన్వీనర్ దుర్వేశీ రామకృష్ణ, గంగుల రామిరెడ్డి, సర్పంచి సుభద్రమ్మ, ఎంపీటీసీ గోపిరెడ్డి లక్ష్మీదేవి, రామకృష్ణ రెడ్డి ,జగన్ మోహన్ రెడ్డి,రంగారెడ్డి,గోపిరెడ్డి అశోక్ రెడ్డి, మర్రిపల్లె సర్పంచ్ తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాణ్యం నాగేశ్ ను అభినందిస్తున్న వైసిపి నాయకులు

వైసిపి కన్వీనర్‌గా పాణ్యం నాగేష్

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండల వైసిపి కన్వీనర్‌గా పాణ్యం నాగేష్‌ను ఎంపిక అయిన్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం ఆలమూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పాణ్యం చంద్ర, దేవాలయ కమిటీ చైర్మన్ శూలం ప్రభాకర్, మాజీ సర్పంచ్ జయరాముడు, పిల్లి సుబ్బారావు, మాధవ, బాలయ్య, దూదేకుల రహీం బల్లారం భాష, తదితరులు మాట్లాడుతూ పార్టీలో ఉంటూ చురుకైన నాయకుడిగా పనిచేస్తూ మన్ననలు పొందిన ఆలమూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు పాణ్యం నాగేష్ సేవలను గుర్తించిన మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆశీస్సులతో అధిష్టానము రుద్రవరం మండల వైసిపి కన్వీనర్‌గా ఎంపిక చేసిందన్నారు. పాణ్యం నాగేష్ మాట్లాడుతూ తన పైన నమ్మకంతో వైసిపి పెద్దలు తనను కన్వీనర్‌గా ఎంపిక చేసినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. తన మీద నమ్మకంతో కన్వీనర్‌గా ఎంపిక చేసేందుకు కృషిచేసిన ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

పెద్దపులి కనిపిస్తే సమాచారం ఇవ్వండి

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం నల్లమల అటవీ ప్రాంత సమీపాన ఉన్న హుస్సేనయ్య స్వామి దర్గ సమీపంలో పెద్దపులి సంచరించినట్లు రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. శుక్రవారంస్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉసేనయ్య స్వామిదర్గ సమీపంలోని మామిడి చెట్లు దగ్గర కొందరు రైతులు పులి సంచరించినట్లు తనకు సమాచారం అందించారన్నారు. దీంతో ఫారెస్ట్ సెక్షన్ అధికారి నాగరాజు, బీట్ ఆఫీసర్లు సురేంద్ర గౌడ్ ,నరసింహారెడ్డి, లను ఆ ప్రాంతానికి పంపి పులి పాదాలను గుర్తించామన్నారు. భయాందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఎక్కడైనా పులి కనిపిస్తే వెంటనే ఆ సమాచారాన్ని ఫారెస్ట్ అధికారులకు తెలియజేయాలన్నారు.

లైన్‌మెన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని కానాల గ్రామంలో విద్యుత్ శాఖలో లైన్మెన్‌గా జిలానీ సాహెబ్ సేవలు అభినందనీయమని ఖాజావలి ఏఈ డి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఉద్యోగ విరమణ పొందుతున్న జిలానీకి సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు జిలానీని ప్రసంసించారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ బాష నజీర్, శ్రీకాంతు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా ఖాద్రి రహమతుల్లా ఉరుసు

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలో జిఎం టాకీస్ దగ్గర ఉన్న హజరత్ సయ్యద్ మాసూం బాష ఖాద్రి రహమతుల్లా అలైహి సాహెబ్ దర్గా ఉరుసు వైభవంగా జరిగింది. శుక్రవారం నాడు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొని ఫతేహాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు అన్వర్ సాహెబ్, అల్తాఫ్ హుస్సేన్, మాజీ వార్డు మెంబర్ గౌండ బాబు, హమ్మద్ హుస్సేన్ ,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

దర్గాలో ప్రార్థనలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

అక్రమ కట్టడాలు కూల్చివేత

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నూనెపల్లెలోని సర్వేనెంబర్ 231లో అక్రమంగా చేపట్టి నిర్మాణాలను రెవెన్యూ మున్సిపల్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. ఈ సర్వే నంబర్ లో వక్ఫ్ భూములు కు సంబందించినదని దీని పైన ఫిర్యాదులు పోవడంతో అధికారులు కూల్చి వేశారు

నేడు సంజామలకు ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సంజామల

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శనివారం నాడు మండల కేంద్రానికి వస్తున్నట్లు కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ గుండం సూర్యప్రకాశ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

భూ రీ సర్వేకు రైతులు సహకరించాలి

ప్రజాశక్తి - వెలుగోడు

భూ రీ సర్వే కొరకు మండలంలోని రైతులు సహకరించాలని తహశీల్దార్ నారాయణరెడ్డి కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మహానంది మండలంలో డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న తను ఇక్కడికి డిప్యూటీ తహశీల్దార్‌గా రావడం జరిగిందని, కాకపోతే ప్రస్తుతం తను తహశీల్దార్ పూర్తి బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ డిటిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు మహానంది మండలానికి బదిలీ అయ్యారన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి భూ రీ సర్వే జరగలేదని అన్నారు. రైతులు భూ రీ సర్వే పైన అపోహలు వీడి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయుల ట్రైనింగ్ బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు శ్రీశైలం మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయుల ట్రైనింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 2022 విద్యా సంవత్సరములో ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు టీచింగ్ అట్ రైట్ లెవెల్ ట్రైనింగ్ ఇవ్వటం జరిగిందని, ఒక్కొక్క ఉపాధ్యాయునికి 780 రూపాయల ప్రకారం ఆత్మకూరు,శ్రీశైలం మండలాలకు సంబంధించిన ఎస్ .జీ .టి ఉపాధ్యాయులు 153 మందితో అక్విటెన్స్ లో ముందుగానే సంతకాలు చేయించుకుని, ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన 1,20,000 వేల రూపాయల డబ్బులు ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి వాడుకొని ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. వెంటనే వారి వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయాలని, లేని యెడల జూలై మొదటి వారంలో బాధితులతో కలిసి ఆత్మకూరు ఎం ఆర్ సి కార్యాలయం ముందు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

జగన్ పాలలో దళితులకు అన్యాయం

ప్రజాశక్తి - నందికొట్కూర్

వైఎస్ జగన్ పాలనలో దళితులు అడుగడుగునా దగా పడుతు న్నారని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంటే పోగు జయాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైసిపి అధికారం చేపట్టాక దళితులపై దాడులు పెరగాయని, ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేయడంతోపాటు దళితులకు అందాల్సిన 27 సంక్షేమ పథకాలను పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెబుతారన్నారు.

డ్రమ్ సీడర్‌తో ఉపయోగం

ప్రజాశక్తి - మహానంది

డ్రమ్ సీడర్‌తో చిన్న,సన్నకారు రైతులకు ఉపయోగం అని మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం మహానంది మండలం బొల్లవరం గ్రామంలో డ్రమ్ సీడర్‌తో వేస్తున్న వరి నాటును సందర్శించారు. ఈ ఆయన మాట్లాడుతూ డ్రమ్ సీడర్ పద్ధతి చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ పద్ధతిలో విత్తనాలు ఎకరానికి కేవలం ఎనిమిది నుండి పది కిలోలు మాత్రమే సరిపోతాయన్నారు. డ్రమ్ సీడర్ ద్వారా వరి నేరుగా విత్తనం వలన కూలీల కొరతను కూడా అధిగమించవచ్చు అన్నారు. డ్రమ్ సీడర్ పద్ధతిపై పలు సూచనలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

నీటి సరఫరా ట్యాంకుల శుభ్రం

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని హరినగరం గ్రామపంచాయతీలో రక్షిత మంచినీటి సరఫరా చేసే ట్యాంకులను శుభ్రం చేసినట్లు వైసిపి నాయకుడు సవరం నాగ ముని తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ హరినగరం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ సవరం కమల ఆధ్వర్యంలో అన్ని రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకుల్లో వారానికి ఒకసారి క్లోరినేషన్ చేయించి శుభ్రంగా కడిగిస్తున్నామన్నారు. ప్రజలు సహకరించి ఎక్కడపడితే అక్కడ చెత్తను పడవేయవద్దని వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు.

ధ్యానంతో ఒత్తిడి దూరం

ప్రజాశక్తి - బనగానపల్లె

ధ్యానం చేసి ఒత్తిడిని తగ్గించుకోవాలని నందవరం ధ్యాన మండలి సభ్యుడు అర్జున్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ స్వర్ణలతాదేవి ఆదేశాల మేరకు శ్రీ వీరబ్రహ్మేంద్ర పిరమిడ్ ధ్యాన కేంద్రం(నందవరం) వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ధ్యానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నందవరం ధ్యాన మండలి సభ్యుడు అర్జున్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ విజయ కుమారి, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ బడే సాహెబ్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి, నాగతిమ్మయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను జయప్రదం చేయండి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - చాగలమర్రి

నేడు చాగలమర్రి పట్టణంలోని 1 నందు జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆళ్ళగడ్డ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, నంద్యాల ఆర్‌డిఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక 1వ సచివాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జగనన్న సురక్ష కార్యక్రమంనకు ఎన్ని ధరఖాస్తులు నమోదు చేసారో,ఎంత మందికి టోకన్లు అందజేసారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు సుభద్రమ్మ,ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఈఓఆర్‌డి సుదర్శన్ రావు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోతుల దాడిలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి - మహానంది

కోతుల దాడిలో మహిళలకు గాయాలైన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని కొత్త కొట్టాల వీధి నందు వెంకట లక్ష్మమ్మ అనే మహిళపై ఒక్కసారిగా కోతులు దాడిచేశాయి. ఈ దాడిలో ఆమెకి గాయాలయ్యాయి. వెంటనే అక్కడి స్థానికులు ఆ కోతులను చెదరగొట్టడంతో ఈ ప్రమాదం నుంచి ఆమె బయటపడింది. అదే సమయంలో అటుగా వెళ్లే ద్విచక్ర వాహన దారుడిని వెంబడించడంతో అతను అదుపుతప్పి కింద పడి అతనికీ గాయాలయ్యాయి. స్థానికులు మాట్లాడుతూ గ్రామంలో కోతుల సమస్య అధికంగా ఉందని, కోతుల బారిన పడి గాయాలైన సంఘటనలు ఇటీవల చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కోతుల సమస్య నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోకుంటే.. మరో విద్యుత్ ఉద్యమం

5వపేజీ తరువాయి.. బేతంచెర్ల : పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకో వాలని సిపిఎం సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య, సిపిఎం పట్టణ, మండల కార్యదర్శిలు వైబి. వెంకటేశ్వర్లు, ఆర్.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బి.రామాంజనేయులు అధ్యక్షతన డోన్ రోడ్డులో గల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ ఏడి బి. మధుసూదన్ రెడ్డి, టౌన్ ఎ.ఇ ఎస్.మహబూబ్ వలి లకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్.ఖాజాబాష, బి.సంజీవ, నాయుడు, యస్.కె.భాష,కె. రాజబాబు,పి.వెంకటరమణ,పి. తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో.. నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పెంచిన విద్యుత్ చార్జీలను ట్రూ ఆఫ్ చార్జీలను, సర్ చార్జీలను పూర్తిగా తగ్గించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు ట్రూ అప్ చార్జీలు సర్చార్జీలు తగ్గించాలని వామపక్ష పార్టీల పిలుపుమేరకు శుక్రవారం నంద్యాలలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన విద్యుత్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి, అనంతరం విద్యుత్ కార్యాలయ అధికారి డి ఈ రమణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న, ఏఐటీ యూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివా సులు, డి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సిపిఐ జిల్లా నాయకులు బాలకృష్ణ కుళాయి స్వామి అధ్యక్షత ధర్నా నిర్వహించి, ఏఈ ప్రసన్న ఆంజనేయులకు వినతి పత్రం అందించారు. నాయకులు సూర్యనారాయణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు:** పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు ఫకీర్ సాహెబ్ అధ్యక్షతన స్థానిక సిపిఎం కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా పటేల్ సెంటర్ పాత బస్టాండ్ మీదుగా విద్యుత్ సబ్ స్టేషన్ చేరుకొని నిరసన చేపట్టారు. సిపిఎం నాయకులు బెస్తరాజు, టి గోపాల కృష్ణ, ఎం కర్ణ, రంగమ్మ, సాజిదాబి, ప్రజా సంఘాల నాయకులు రాము, సురేష్, నరసింహులు, రామిరెడ్డి, శివ, నారాయణ, గణేష్ పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట సిపిఐ మండల కార్యదర్శి ఆవుల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఆత్మకూర్ : ఏఈ రమేష్‌కు వినతిపత్రం నాయకులు

నందికొట్కూరు: సబ్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం నాయకులు

బేతంచెర్ల : వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు